# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 5 సంచిక -05 కృష్ణా/విజయవాడ మే - 2024 పేజీలు - 36 రూ.20.00



అమరజీవి

## దాచూరి రామిరెడ్డి

జననం : 15.01.1938 మరణం : 02.05.2016

# రాష్ట్ర ప్రాతినిధ్యాలు



విద్యాశాఖ డైరెక్టర్‌కు రాజమండ్రి మున్సిపల్, ఎయిడెడ్ టీచర్ల పొజిషన్‌ల ఐ.డి.ల సమస్యలపై యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి కె.ఎస్.ప్రసాద్‌లు ప్రాతినిధ్యం చేసారు



ఉపాధ్యాయుల సమస్యలపై జాయింట్ డైరెక్టర్‌కు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్‌లు ప్రాతినిధ్యం చేసారు





పాఠశాల విద్య అడిషనల్ డైరెక్టర్ & జాయింట్ డైరెక్టర్‌లకు ప్రాతినిధ్యం - రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

# జిల్లాలో పలు సమస్యలపై ప్రాతినిధ్యాలు



ఎన్.టి.ఆర్.



చిత్తూరు



శ్రీకాకుళం



పల్నాడు



నెల్లూరు



అన్నమయ్య



కడప



తూర్పుగోదావరి



పశ్చిమగోదావరి

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక



**సంపాదక వర్గం**

ఎన్.కుమార్ రాజా

ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్

నక్కా వెంకటేశ్వర్లు

ఐ.ప్రసాదరావు

ఎం.జోగిరాజు

ఎం.లలితశ్రీ


ఈ సంచికలో...


| | |
|---|---|
| పదవికాసం | - 04 |
| రాష్ట్ర విద్యా సదస్సు | - 05 |
| ఈ జబ్బు ప్రమాదం... కానీ తగ్గించవచ్చు | - 06 |
| అమరజీవి కామ్రేడ్ దాచూరి రామిరెడ్డి | - 07 |
| ట్రైలర్ (చిన్నకథ) | - 12 |
| మేనిఫెస్టో ఎలా ఉండాలంటే!? | - 13 |
| పదవ తరగతి 2024 పరీక్షా ఫలితాలు... | - 15 |
| భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మారినా... | - 16 |
| ప్రశ్నోత్తరాలు | - 17 |
| ఉద్యమ వార్తలు | - 18 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 33 |



| | | |
|---|---|---|
| 5 సం॥ చందా | : | 850-00 |
| 2 సం॥ చందా | : | 375-00 |
| సం॥ చందా | : | 200-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్యఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి

గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2973763

MobileNo. : 9494112533

Website : www.aputf.org

E-mail : ikyopadhyaya1975@gmail.com


# ఓటు హక్కు వినియోగించుకుందాం

మన రాష్ట్రంలో 2024 మే 13న సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. లోక్‌సభకి, అసెంబ్లీకి ఒకేసారి జరిగే ఈ ఎన్నికలకు అత్యంత ప్రాధాన్యత వున్నది.

సమాజ సర్వతోముఖాభివృద్ధికి విద్యారంగం కీలకమైనది. అభివృద్ధి చెందిన దేశాల అనుభవం కూడా అదే. కాని మన ప్రభుత్వాలు కూడా విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పదే పదే ప్రకటిస్తుంటాయి. కాని ఆచరణలో విద్యారంగం ఇప్పటికీ వెనుకబడే ఉంది. నాణ్యమైన విద్య అందించే విధానాల పేరుతో కార్పొరేట్, ప్రవేటు, విద్యా సంస్థలు ప్రమేయం క్రమంగా విస్తరిస్తున్నది.

జిడిపిలో 6% నిధులు వెచ్చిస్తేనే అందరికి సమానమైన, నాణ్యమైన విద్య అందుతుంది. కామన్ స్కూల్ సిస్టమ్ వల్లనే అందరికి సమానమైన విద్య అందుతుంది.

మన రాష్ట్రంలో ప్రభుత్వ విధానాల వలన విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. జిఓ 117 వలన రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలు కనుమరుగయ్యాయి. ప్రాథమిక తరగతుల ఉన్నత పాఠశాలల్లో విలీనం వలన రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గింది. నాడు-నేడు ఫేజ్-2 పనులు పూర్తి కాకుండానే ఉన్నాయి.

పెన్షన్ ఉద్యోగుల హక్కు. జీవన భద్రత. కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ పథకం అమలు చేస్తానని హామీ ఇచ్చిన పాలక ప్రభుత్వం హామీని విస్మరించింది. ఓపిఎస్‌ను అమలు చేయకపోగా, జిపిఎస్ పేరుతో మరో కాంట్రిబ్యూషన్ పథకాన్ని అమల్లోకి తెచ్చింది. గతంలో ఎన్నడులేని విధంగా ఉపాధ్యాయులు చెల్లించవలసిన డిఏ, పిఎఫ్, ఏపిజిఎల్ఐ, పిఆర్‌సి అరియర్లు నేటికి పూర్తి స్థాయిలో చెల్లించలేదు. ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయకుండా యాప్‌ల పేరుతో అధిక వత్తిడికి గురిచేసే విధానాలు అనుసరించింది.

ఇటువంటి ప్రత్యేక పరిస్థితులలో జరుగుతున్న ఈ ఎన్నికలను ఉపాధ్యాయులు, ఉద్యోగులు కీలకంగా చూడాలి. మన తమ సమస్యల పరిష్కారానికి ఎవరు అనుకూలంగా వ్యవహరిస్తున్నారో నిశితంగా గమనించాలి. గత అనుభవాలను గుర్తుంచుకుని విద్యారంగ ప్రయోజనాలను కాపాడే వారిని బలపరచాలి. విద్యారంగ ప్రయోజనాలతోబాటు ఆర్థిక బకాయిలను చెల్లించేవారిని, ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీచేసి నిరుద్యోగ యువతకు ఉపాధి చూపించేవారిని ఎన్నుకోవాలి. పాత పెన్షన్ అమలు చేసే వారిని, ఉపాధ్యాయ ఉద్యమా లకు అండగా నిలిచేవారిని ఎన్నుకోవాలి. అందుకొరకు ఈ సార్వత్రిక ఎన్నికలో ప్రతి ఉపాధ్యాయ, ఉద్యోగి తమ కుటుంబ సభ్యులతో సహ తమ ఓటు హక్కుకు వినియోగించుకుందాం.

PRINTED AND PUBLISHED BY KANDALA SATYA SUBRAHMANYA PRASAD, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. KUMAR RAJA

## పద వికాసం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | | 3 | | 4 | | |
| 5 | | | | | | | | 6 |
| 7 | | | 8 | | | | 9 | |
| | | 10 | | | | 11 | | |
| 12 | | | | | 13 | | | |
| | | | | 14 | | | | |
| 15 | | | 16 | | | | 17 | 18 |
| | | 19 | | | | 20 | | |
| | 21 | | | | | 22 | | |

## అధారాలు

- చక్రి

**అడ్డం**

1) శాకం - అన్నంలోకి
4) గిరిజనుల వ్యవసాయం
7) అసలుకంటే ముద్దు
8) కండకు పట్టే పొగరు
9) సరిహద్దు -లో దాటరానిది
12) ప్రపంచమంతా తన గుప్పెట్లో ఉండాలనుకొనే దేం
13) అసత్యాలు
15) బియ్యపు తునకలు
16) కాకిగూట్లో గుడ్లుపెట్టే పక్షి
17) కడుపుకు తిండి. కంటికి?
21) ఎన్నికల్లో ప్రజల ఆయుధం
22) గేదె ముర్రుపాలతో చేసే పదార్థం

**నిలువు**

2) రచ్చబండ - లో ఉన్న తగువు
3) ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెద్ద నది
4) ఈ మేక పిల్ల పెంటది కాదు
5) జావగారి పోతే ఎలా? ఈ వాక్యంలో ఉన్న ఆహారం
6) ఇది "వద్దు" అని ప్రభుత్వం చట్టం చేస్తే?
10) ఏ పంటకు ఎక్కువ నీళ్లు కావాలి?
11) ఆడది "అబల"కాదు. మరేమిటి?
14) కాకి పేరును తగిలించుకున్న పట్టణం
15) పదిని నూరుతో పెంచి తొమ్మిది వందలు తీసేయండి.
18) నీరు ఘనమా? ద్రవమా?
19) పోటు - కు ముందు
20) భూపాలుడు

## పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదకేళి 2024 ఏప్రిల్ 15లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది.

(సమాధానాలు వచ్చే సంచికలో..)

## గత ఏప్రిల్ నెల సమాధానాలు

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| * | 1 మెం | * | 2 కో | 3 హి | మా | * | * | 4మ | 5చే | * | * |
| 6పం | తు | లు | * | తం | * | 7వి | 8శా | ఖ | ప | ట్నం | * |
| * | లు | * | 9మీ | * | 10వ | * | ర | * | * | * | * |
| 11నా | * | 12అ | * | 13క | ల్ల | * | ద | * | 14న | * | 15అ |
| * | * | ల్ల | * | వి | భా | * | * | 16ను | వ్వ | * | ష్టా |
| 17న | ల్లా | రి | * | * | యి | * | * | * | * | లం | 18చ |
| యా | * | * | 19రే | * | 20ప | టి | క | * | 21హై | * | మ్మా |
| 22రా | మా | రా | వు | * | టే | * | 23దా | మో | ద | రం | * |
| య | * | * | * | * | ల్ | * | * | * | రా | * | 24రం |
| 25పూ | త | రే | కు | * | * | 26అ | * | లు | 27బా | * | గ |
| రు | * | * | * | * | * | 28హం | 29స | పా | దు | * | వ |
| * | 30రే | వం | త | రె | డ్డి | * | రి | * | * | 31పి | ల్లి |

## అమరవీరుడా వెంకట స్వామి నివాళి గీతం

- పి.గోపినాథ్, నెల్లూరు

అమర వీరుడా..వెంకటస్వామీ
ఐక్యఉపాధ్యాయ సంఘ జయపథగామీ
ఐక్యఉపాధ్యాయ సంఘ జయపథగామీ ॥అమర॥

ఉపాధ్యాయ ఉద్యమాన పెడధోరణినెదిరించి
సైద్ధాంతిక నిబద్ధతే నీ మతమని చాటినావు
ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్మాణంలో
కడదాకా కరిగినట్టి ఆశయాల యోధుడా ॥అమర॥

నీటితోన కలసి మెలసి చేప ఈదినట్లుగా
కార్యకర్తలతో మెలిగిన నాయకత్వ గరిమ నీది
కుటుంబ క్షేమాన్ని మించి సంఘ క్షేమమాశించి
ఉద్యోగం విరమించి ఉద్యమాన్ని నడిపినావె ॥అమర॥

అప్వారి అన్న మూడు అక్షరాల నీ పేరు
ఉప్వాంగే ఉద్యమాల యూటీఎఫ్ సెలయేరు
చెరగని చిరునవ్వులోని చెదరని సంకల్పమా
చరితలోన నిలిచినట్టి ధీర ఉపాధ్యాయుడా ॥అమర॥

ఉవ్వెత్తున ఎగసి నీవు నిర్మించిన ఉద్యమాన్ని
మా గుండెలకద్దుకొని భద్రంగా గాచినాము
నీ ఆశయ ఆదర్శాలను నిరతము తలచుకొని
కొత్త శక్తి నింపుకునే కర్తవ్యం వహిస్తాము ॥అమర॥




యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 13వ తేదీన గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో యుటియఫ్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ స్థాపించి. 50 ఏళ్లవుతున్న సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వివిధ అంశాల పై సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాలకులు ఎవరైనా విధానాల ప్రాతిపదికగా, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం యుటియఫ్ రాజీలేని పోరాటాలు చేస్తున్నదని అన్నారు.

ఈ సదస్సులో 'ఆర్థిక సంస్కరణలు – విద్యా రంగంపై ప్రభావం' అనే అంశంపై ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రసంగించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 45 ప్రకారం 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్య అందించాలని, ఆదేశిక సూత్రాలలో ప్రభుత్వ రంగంలోనే విద్య ఉండాలని స్పష్టంగా ఉందన్నారు. కానీ 1991 తర్వాత సంస్కరణల ఫలితంగా విద్యరంగా ప్రైవేటు, కార్పొరేట్ పరం అయ్యి పేదలకు విద్య దూరం అవుతుందన్నారు. ప్రస్తుతం విద్యా రంగంలో పేద, ధనిక తేడాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని విశ్లేషించారు. ప్రభుత్వ బడులలో పేదలు మాత్రమే చదువుతున్నారని చెప్పారు. సంస్కరణలను పారిశ్రామిక రంగానికే పరిమితం చేస్తామన్న పాలకులు అన్ని రంగాల్లో అమలు చేశారని, విద్య, వైద్య రంగాలపై తీవ్ర ప్రభావం చూపాయని అన్నారు. దేశంలో సుమారు 950 యూనివర్సిటీలు ఉంటే వాటిలో 500 ప్రైవేటు యాజమాన్యంలో ఉన్నాయ న్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పరిరక్షణకు ఉపాధ్యా యులు సామాజిక బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రముఖ ఆర్థికవేత్త, జర్నలిస్ట్ డి.పాపారావు 'ఆర్థిక, రాజకీయ కేంద్రీకరణలు – పర్యవసానాలు' అనే అంశంపై ప్రసంగించారు. పాపారావు మాట్లాడుతూ.. సంస్కరణల అమలు వల్ల ఆర్థిక అసమానతలు మరింత పెరిగాయన్నారు. 1982 నాటికి వంద రూపాయల ఆదాయంలో 6 శాతం ఆదాయం ఒక్క శాతంగా ఉన్న ధనవంతులకు వెళ్లేదని, ఇప్పుడదని 22.5 శాతానికి చేరిందన్నారు. ఆర్థికవేత్త తామస్ పికెట్ విడుదల చేసిన పత్రాల ప్రకారం వలసపాలన నాటి కంటే ప్రస్తుత బిలియనీర్ల రాజ్యంలో ఆర్థిక అసమానతలు పెరిగాయని వివరించారు. 1930–1979 వరకూ సంక్షేమ రాజ్యాలు ఏర్పడ్డాయని, ఫలితంగా సామాన్యులకు కొన్ని సబ్సిడీలు, కార్మికులకు హక్కులు వచ్చాయన్నారు. ఆ తర్వాత కాలంలో సోవియట్ యూనియన్ విచ్చిన్నం, సంస్కరణల అమలు ఫలితంగా సంక్షేమ రాజ్యాలు క్రమంగా నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. అన్ని రంగాలపై సంస్కరణల ప్రభావం పడిందన్నారు. ఫలితంగా ప్రజల మధ్య ఆర్థిక అంతరాలు పెరిగాయన్నారు. ఈ క్రమంలోనే కొద్దిమంది చేతుల్లో సంపద పోగుపడుతుండడంతో ప్రజా స్వామ్య పాలన క్రమంగా నీరు గారుతుందని, నియంతృత్వ ధోరణి పెరుగుతుందని తెలిపారు.

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణకు అనుసరించాల్సిన విధానాలపై త్వరలోనే టీచర్స్ మేనిఫెస్టో విడుదల చేస్తామని తెలిపారు.

ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, ఎ.ఎన్. కుసుమ కుమారి, జె.వి.వి.రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుర్ర రామరావు, ఏపి పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.ప్రభుదాస్ పాల్గొని ప్రసంగించారు.

రాష్ట్ర కార్యదర్శులు ఎస్.పి.మనోహర్ కుమార్, ఎస్ఎస్ నాయుడు, జి.వి.రమణ, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్ రాజా, ఆడిట్ కమిటీ కన్వీనర్ టిఎస్ఎన్ఎల్ మల్లేశ్వరరావు, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం. హనుమంతరావు, గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. ఆదిలక్ష్మి, ఎం. కళాధర్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్, బాపట్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె. వినయ్ కుమార్, ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఈ జబ్బు ప్రమాదం ... కానీ తగ్గించవచ్చు

జ్వరం, తలనొప్పి, కడుపు నొప్పి ఈ జబ్బులకు రకరకాల లక్షణాలు ఉంటాయి. బీపీ, షుగర్ ,క్యాన్సర్ వీటికో కొన్ని లక్షణాలు ఉంటాయి .ఆ లక్షణాలను బట్టి ఒక ప్రాథమిక అంచనాకు వచ్చి, తగ్గించడానికి కావలసిన ట్రీట్మెంట్ ని చేయించుకుంటాం .ట్రీట్మెంట్ కు కూడా తగ్గకపోతే ఏ పార్టు కు వచ్చిందో ఆ పార్టు అవసరమైతే తొలగించి సర్జరీ చేస్తాము. సర్జరీ చేసిన తర్వాత కూడా కొన్ని సందర్భాల్లో తిరిగి ఆ జబ్బులు ప్రారంభం కావచ్చు. క్యాన్సర్ లాంటివాటికి కీమోతెరపీలు లాంటివిచేస్తాము... ఎందుకు ఈ జబ్బులు వస్తాయి.. మన జీవన విధానం, మానసిక ఒత్తిడి, ఫాస్ట్ ఫుడ్ పదార్థాలు తినేయటం వల్ల బీపీ, షుగర్ క్యాన్సర్లు రకరకాల జబ్బులు వస్తున్నాయి. వీటిని మానేస్తే మానసిక ఒత్తిడి తగ్గిస్తే, శారీరక శ్రమను పెంచితే, బర్గర్లు, పిజ్జా లాంటి ఫాస్ట్ ఫుడ్‌ని తగ్గించుకుంటే ఈ జబ్బులను అదుపు చేయవచ్చు..వచ్చాక టాబ్లెట్స్ వేసుకోవచ్చు.... జబ్బు తగ్గించుకోవడానికి లేదా రాకుండా ఉండటానికి ఒకనాడు ఆయిల్ పుల్లింగ్, ప్రోటీన్ కోసం నాన్ వెజ్ తినడం పూర్వకాలం నాటి కొర్రలు, రాగులు, లాంటివి తినాలి. ప్రకృతి ఆహారాన్ని తినడం. పచ్చి కాయలు తినడం. ఇలా ఒక్కొక్కసారి ఒక్కొక్క రకమైనటువంటి ట్రీట్మెంట్లు, పద్ధతులు దానికి శాస్త్రీయ ఆధారాలు జోడించడం, వీటి చుట్టూ వ్యాపారం ముందుకు వచ్చాయి. మనిషి తన ఆయుష్ ని పెంచుకోవడానికి ఏదో ఒక దాని వెంట పరిగెత్తుతూ ఉన్నారు.

### సామాజిక జీవితంలో.....

ప్రజల చేత, ప్రజల కొరకు ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అని, ప్రజల అభిప్రాయాలను తీసుకొని చట్టాలను రూపొందించడం అనేది ప్రజాస్వామ్య ప్రధాన ఉద్దేశం ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా వ్యక్తిగత ధోరణితో తను చెప్పిందే వేదం, ఎవరిని మాట్లాడనీయకుండా ఉండేదాన్ని నియంతృత్వం అంటాము. రాష్ట్రాల యొక్క హక్కుల్ని కాపాడుతూ, కేంద్రం దేశ భద్రత వ్యవహారాల్లో మాత్రమే జోక్యం చేసుకుంటూ నిర్వహించే వ్యవస్థను ఫెడరల్ వ్యవస్థ అంటారు. మన దేశంలో ప్రజాస్వామ్య ధోరణిని చూసాం. అప్పుడప్పుడు నియంతల ధోరణి చూస్తున్నాము. ప్రజాస్వామ్య వ్యవస్థ కు భంగం వాటిల్లితే ఎన్నికల్లో ప్రక్కన పెట్టె శస్త్ర చికిత్స చేస్తున్నాము. మనిషిని మరొక మనిషి లాగటం లేదా మోయటం అనేది భూస్వామ్య సమాజం యొక్క లక్షణం. ఒక మనిషిని యంత్రం యంత్రం లాగడం పెట్టుబడిదారీ సమాజం మన భారతదేశంలో మనిషిని మనిషిని లాగడం ఉంది మనిషిని యంత్రం లాగడం ఉంది కనుక మన సమాజాన్ని భూస్వామ్య పెట్టుబడిదారీ సమాజం అంటూ ఉంటారు.

### అన్నిటికీ మించి ......



ఎస్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

సమయానికి అన్నం తినకపోతే గ్యాస్ట్రిక్ జబ్బు వస్తుంది.. బాగా ఎండలో తిరిగితే డిహైడ్రేషన్ అయ్యి వడదెబ్బ తగులుతుంది..అలాగే కార్మిక ఉద్యమాలు బలహీనపడితే ఫాసిజం అనే జబ్బు వస్తుంది. మరి దీని లక్షణాలు ఏమిటి? వీటి లక్షణాలు అంత తేలిగ్గా బయటపడవు. కానీ ఒక్కొక్క లక్షణం చాలా నర్మగర్భంగా బయటకు వస్తూ ఉంటాయి. కార్మికోద్యమం ఎందుకు బలహీన పడుతుంది. ఒకవైపు ప్రైవేటీకరణ ప్రారంభమైన తర్వాత కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థ అనే అసంఘటిత రంగ వచ్చేసింది. ప్రపంచీకరణ వ్యక్తి వాదాన్ని ముందుకు తీసుకొస్తుంది. వీటన్నిటి వల్ల కార్మిక ఉద్యమాలు బలహీనపడతాయి. ఈ కార్మికుల ఉద్యమాన్ని సంఘటిత పరచక పోతే అంటే సకాలంలో భోజనం చేయకపోతే గ్యాస్ట్రిక్ వచ్చినట్లే కార్మికోద్యమాలను సంఘటిత పరిచే ఉద్యమ శక్తిని పెంపొందించు కోకపోతే ఫాసిజం అనే ఒక ప్రమాద కరమైన జబ్బు వస్తుంది. ఇది 1919లో రోమ్ సామ్రాజ్యంలో ముసోలిన్ పేరుతో, 1933లో జర్మన్‌లో హిట్లర్ పేరుతో ఈ జబ్బు ఆ దేశాలను నాశనం చేసింది. పాసిజం జబ్బుని సోషలిజంతో కార్మిక ఉద్యమం సంఘటితం అయ్యి శత్ర చికిత్స చేసి పూర్తిగా నయం చేశారు. కనుక ఈ జబ్బు యొక్క సాధారణ లక్షణాలను జబ్బు ముదిరితే వచ్చే లక్షణాలను పరిశీలించాలి.

### లక్షణాలు.... పరిష్కారం

మనమే గొప్ప మిగిలిన వారు తక్కువ అనే భావనను చాప కింద నీరులా వ్యాపింప చేస్తుంది. ప్రజాస్వామ్యం ఉండదు. ప్రశ్నించే తత్వం, సృజనాత్మకత, సైంటిఫిక్ టెంపర్ కనుమరుగైపోతాయి. జంతువులను ప్రేమిస్తుంది. మనుష్యులను విభజిస్తుంది. లేని శత్రువుని సృష్టించి దాని చుట్టూ వ్యతిరేకతని రెచ్చగొడుతుంది. మతం, రాజకీయాలు తేడా లేకుండా చేస్తుంది .కార్పొరేట్ల సేవలో తరించిపోతుంది. ఏదో ఒక పేరుతో మూకుమ్మడి దాడిని చేయిస్తుంది. స్త్రీల పట్ల చిన్నచూపు చూపుతుంది. మానవత్వపు కనీసపు లక్షణాలు ఉండవు.

ఈ లక్షణాలు కనిపించగానే ఫెడరల్ వ్యవస్థతో కూడిన లౌకిక భావనను అభివృద్ధి పరుస్తూ, అందరూ సమానం అనే సమానత్వం వైపు కదులుతూ... కార్మికోద్య మాలను సంఘటిత పరుస్తూ ...దేశం అందరిదీ, మనం భారతీయులం మనమంతా బంధువులం అనే స్పృహను పనికట్టుకొని అభివృద్ధి చేయాలి.

మన ఉద్యమ నాయకులు

# అమరజీవి కామ్రేడ్ దాచూరి రామిరెడ్డి



ఉపాధ్యాయ ఉద్యమం, అందునా ప్రత్యేకించి ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్‌లో అమరజీవి రామిరెడ్డి పాత్ర సాటిలేనిది. ఆయన జీవితం, వ్యక్తిత్వం అందరికీ ఆదర్శప్రాయం. ఆయన దార్శనికుడు, దీర్ఘదర్శి, పోరాట యోధుడు, వ్యూహకర్త, నిర్మాణ నిపుణుడు, బోధకుడు, అప్యాయాతానురాగాల కలబోత. ఆయన నిరాడం బరత్వం, త్యాగం, కఠోరశ్రమ, తపన, సిద్ధాంత నిబద్ధత అనితర సాధ్యమైనవి. సుందరయ్య, చెన్నుపాటి వారసునిగా, వెంకటస్వామి సరిజోడుగా ఉపాధ్యాయ ఉద్య మానికి దిశా నిర్దేశం చేసిన నాయకుడిగా చిరస్మణీయుడు. ప్రాంతీయ అవరోధాలను అధిగమించి సంఘాన్ని 'విశాలాంధ్రయుతం' చేయడం ఒక ఎత్తు అయితే దాన్ని దేశవ్యాప్తం చేయడం మరో ఎత్తు. ఉపాధ్యాయ ఉద్యమ సువర్ణాధ్యాయ రచయితల్లో రామిరెడ్డి అగ్రగణ్యుడు.

**ప్రజలతో పెనవేసుకున్న జీవితం**

దాచూరి రామిరెడ్డి గారి స్వగ్రామం ప్రకాశం జిల్లా కందుకూరు తాలూకా సింగరాయకొండకు 4 కి.మీ.లు దూరంలో గల 'పాకాల'. వారి తల్లిదండ్రులు పేరా రెడ్డి, శంకరమ్మ. రామిరెడ్డి తనకంటే ఒక సంవత్సరం సీనియర్ అయిన ప్రముఖ చరిత్రకారుడు వకుళాభరణం రామకృష్ణ గారితో కలసి సింగరాయకొండలో హైస్కూల్ విద్యను పూర్తి చేశారు. ఈ కాలంలోనే వీరిద్దరు అభ్యుదయ భావాలవైపు మళ్లారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఊరిలో పిల్లలను చేరదీసి ఊరేగింపు చేయడమే కాకుండా దానిలో జాతీయ నినాదాలతో బాటు వామపక్ష నినాదాలను చొప్పించే వాళ్లు. 1952 సార్వత్రిక ఎన్నిక సందర్భంగా ఊరంతా కమ్యూనిస్టు పార్టీ కరపత్రాలు పంచుతూ నినాదాలు ఇచ్చేవాళ్లు. ఎవరి దగ్గరనుండి వ్యతిరేకత వచ్చేది కాదు. ఆ ఎన్నికల్లో రెండు పార్లమెంట్ స్థానాలు కమ్యూనిస్టు పార్టీ గెలుచుకుంది.

రామిరెడ్డి, వకుళాభరణ రామకృష్ణ మరో స్నేహితుడు శివరామిరెడ్డితో కలసి 'బోసు గ్రంథాలయం' పేరుతో లైబ్రరీ పెట్టారు. అప్పటికే గ్రామంలో వామపక్ష వాతావరణం బలపడడంతో యువజన సంఘం స్థాపించి ఒక కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆ కార్యాలయంలో రాత్రిబడి నిర్వహించేవారు. గ్రామంలో తలెత్తే చిన్న చిన్న గొడవల పరిష్కారంలో పాల్గొంటూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు.

అదే సమయంలో సింగ రాయకొండ హైస్కూల్‌కు బాల కృష్ణారెడ్డి అనే ఒక యువ అధ్యాపకుడు వచ్చారు. అతను విద్యార్థి ఫెడరేషన్‌లో క్రియాశీలక కార్యకర్తగా పనిచేసి రావడంతో వీరి యువజన సంఘాల కార్యక్రమాలకు అండగా నిలిచాడు. సింగరాయ కొండలో విద్యార్థి యువజన మహాసభలు నిర్వహించి అనేకమందిని కమ్యూనిస్టు పార్టీవైపు మరలేలా కృషి చేసారు.

1957 పార్లమెంట్ ఎన్నికల్లో పాకాల గ్రామంలో కమ్యూనిస్టు పార్టీకి మెజార్టీ సాధించేందుకు కృషి చేశారు. ఉప్పు కొటారులో పేద రైతుల ఉద్యమంలో గోళ్లమూడి కొండారెడ్డి, శంకరరెడ్డితో కలసి రామిరెడ్డి రైతుల సమస్యలపై చురుకైన పాత్ర నిర్వహించారు.

**రామాయపట్నంలో తొలి పోస్టింగ్**

రామిరెడ్డి గ్రామ రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ తమకు అడ్డు తగులుతున్నాడని భావించిన ధనిక రైతులు రామిరెడ్డిని ఉద్యోగానికి పంపాలని ఆయన తండ్రిపై ఒత్తిడి తెచ్చారు. ఫలితంగా రామిరెడ్డి ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు.

ఉపాధ్యాయుడిగా రామిరెడ్డికి రామాయపట్నంలో తొలి పోస్టింగ్. అనంతరం 1960 వరకూ రాపూరు తాలూకా మద్దూరుపల్లెలో ఉపాధ్యాయునిగా పనిచేశారు. ఆ సమయంలో రాపూరు తాలూకా దళిత యువకులకు రాత్రి పాఠశాల ఏర్పాటు చేసి విద్యాబోధన చేపట్టినందుకు గ్రామ పెత్తం దార్ల ఆగ్రహా న్ని ఎదుర్కొ న్నారు. తర్వాత 1962లో కనిగిరి తాలూకా పిసిపల్లి, చినవరిమడుగుల్లో రెండేళ్ల పనిచేశారు. ఆనాడు నేరుగా ఎర్రజెండా చేబూని ఉద్యమాలకు రావడం చేసేవారు. 1955లోనే ఆయన పార్టీ సభ్యత్వమూ తీసుకున్నారు.

ఆ రోజుల్లో సింగరాయకొండ హైస్కూల్‌లో సింగరాజు రామకృష్ణయ్య సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేస్తూండే వారు. చెన్నుపాటి లక్ష్మయ్య, విజయరామరాజు గార్లు కూడా అక్కడకు వస్తూ ఉండేవారు. ఆ విధంగా చెన్నుపాటి లక్ష్మయ్య గారితో రామిరెడ్డి గారికి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ఆయన్ని ఎంత గానో ప్రభావితం చేసింది. వారి భావి జీవితానికి పునాదులు అక్కడే ఏర్పడ్డాయి.



**విద్యాభ్యాసం కొనసాగింపు**

రామిరెడ్డిగారిపై చెన్నుపాటి లక్ష్మయ్య గారికి విపరితమైన నమ్మకం, అభిమానం. దీనితో విజయరామరాజు గారి ఇంటిలో వుంటూ టీచర్ ట్రైనింగ్ చదువుతున్న అనసూయమ్మగారిని చూసి ఆమె వివరాలు తెలుసుకుని వారి తండ్రి అంగీకారంతో రామిరెడ్డిగారి వివాహం జరిపించారు. వివాహం కారణంగా అనసూయమ్మగారు ట్రైనింగ్ తప్పారు. దీనితో ఆయన తాను ఇంటర్మీడియట్ చదువుతూ ఆమెను కూడా ట్రైనింగ్ పూర్తి చేయమని ప్రోత్సహించారు. ఆ తర్వాత బిఏ, బిఇడి డిగ్రీలు కూడా పూర్తి చేసారు.

**లాంతర్ల వెలుగులో విద్యా బోధన**

విద్యార్థి దశలోనే రామకృష్ణతో కలసి పాకాల గ్రామంలో రాత్రిబడులు నిర్వహించేవారు. ఆ తర్వాత తాను పనిచేసిన చినవరిమడుగు ఒక వెనుకబడిన గ్రామం. అక్కడ కరణం ఇంటిలోనే బడి ఉండేది. ఇద్దరే పిల్లలు ఉండేవారు. దాన్ని గమనించి పగలు బడి మానేసి, రాత్రి పాఠశాల ప్రారంభించారు. లాంతర్ల వెలుగులో 40మందికి చదువు చెప్పేవారు.

**వైద్యంలోనూ శిక్షణ**

నెల్లూరు డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డిగారు పేదలకు ఉచిత వైద్యం చేసేవారు. అంతేగాక ఉపాధ్యాయ సంఘ కార్యకర్తలకు కూడా 40 రోజుల పాటు ఉచిత వైద్య శిక్షణ, రాజకీయ శిక్షణ ఇచ్చారు. గ్రామంలో పేదలకు ఉచిత వైద్యం, ఇంజంక్షన్లు వేయడంలో తర్ఫీదు ఇచ్చారు. అక్కడ శిక్షణ పొందిన రామిరెడ్డి ఉపా ధ్యాయ వృత్తితోబాటు వైద్యవృత్తిని కూడా చేపట్టారు. అనేక పుస్తకాలు చదవడం ద్వారా వైద్యవృత్తిలో మెళకువలు నేర్చుకున్నారు. ఆ తర్వాత తాను పనిచేసిన ప్రాంతాల్లో గ్రామీణ ప్రజలకు ఆర్ఎంపిగా వైద్య సేవలు అందించారు.

**శిస్తు వ్యతిరేక పోరాటంలో ప్రధాన పాత్ర**

పార్టీ ఆకలియాత్ర నిర్వహించిన సమయంలో చినవరిమడుగు నుంచి 60 మంది చద్దిమూటలు కట్టుకుని కనిగిరికి పాదయాత్ర చేసేలా ఆయన ప్రోత్సహించారు. శిస్తు వ్యతిరేక పోరాటంలో ప్రధానపాత్ర పోషించారు. చాగంరెడ్డి నరసింహారెడ్డి, గురుస్వామిరెడ్డి, సూరాపాపి రెడ్డి, కొండ్రెడ్డి ఓబుల్ రెడ్డి వంటి నేతలతో కలసి పనిచేశారు.

**గ్రామస్తుల సాయంతో పాఠశాల నిర్మాణం**

రామాయపట్నంలో అప్పర్ ప్రైమరీ స్కూలు పూరింట్లో ఉండేది. అక్కడ రామిరెడ్డి చొరవతో భవనం కట్టించారు. గ్రామస్తులు ఇంటికొక బండి ఇటుకలు సాయం చేశారు. పక్కా స్కూల్ నిర్మాణం పూర్తి చేశారు. గ్రంథాలయం ఏర్పాటు చేసి అన్ని తెలుగు పత్రికలూ తెప్పించారు. ఐదుమైళ్ళు అడ్డదారిలో నడిచివెళ్లి స్కూల్కు చేరాల్సివచ్చేది. 1969లో లింగసముద్రంలో రామిరెడ్డి తెలుగు పండిట్ గా చేరారు. తర్వాత కర్నూలులో బిఇడి చేశారు. కరేడు, మడనూరు, సింగరాయకొండ, పొన్నలూరుల్లో పనిచేశారు. ఉద్యమ అవసరాలకోసం 1982లో 44 ఏళ్ళకే స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు.



**నిరంతర అధ్యయన శీలి**

తల్లిదండ్రులు అందించిన విద్యతో 1958లో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయునిగా వృత్తిని ప్రారంభించిన రామిరెడ్డిగారు సాధారణ విద్యార్హతలను, వృత్తి విద్యార్హతలను పెంపొందించుకొని 1969లో తెలుగు పండిట్ గా పదోన్నతిని పొందారు. వృత్తిపర అంశాలు, ఉద్యమపర అంశాలనేగాక సామాజిక-రాజకీయ విషయాలను కూడా లోతుగా పరిశీలించడం, విశ్లేషించడం ఆయన ప్రత్యేకత. నిరంతర అధ్యయనశీలి అయిన ఆయనవెంట పర్యటనలలోను పుస్తకాల సంచివుండేది.

**యుటియఫ్ నాయకునిగా**

యుటియఫ్ ఆవిర్భవించడంలోను, అది రాష్ట్రవ్యాపిత సంఘంగా విస్తరించడం లోనూ రామిరెడ్డిగారి కృషి కూడా ఎంతో వున్నది. 1980 నుండి 2000 వరకు రాష్ట్ర అధ్యక్షునిగా 20 సం॥ల పాటు పనిచేసారు. ఏ పని చేసినా స్పష్టమైన ఆలోచన కలిగి ఉండే వారు. ఉద్యమ కార్యకర్తగా ఉంటూ టీచర్గా పనిచేస్తుండడంతో ఉపాధ్యాయ వృత్తికి, విద్యార్థులకు న్యాయం చేయలేకున్నానని తలచి ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమానికి పూర్తికాలం కేటాయించారు.

యుటియఫ్కు ప్రభుత్వ గుర్తింపును (1988 జనవరి), జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో శాశ్వత సభ్యత్వమును (1997 జులై) సాధించుటలోను రామిరెడ్డిగారు చేసిన కృషి అమూల్యమైనది.

రీగ్రూపింగ్ స్కేళ్లు, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ (10-15-22సం॥ల స్కేళ్లు) సాధించడంలో రామిరెడ్డి గారి ఆలోచన, కృషి అద్వితీయం. ప్రమోషన్ అర్హత లేని సెకండరీ గ్రేడ్ టీచర్లకు ప్రమోషన్ అర్హతలేకున్నా 15 సం॥ల స్కేలు పొందుటకు పిఏటి అనే నామమాత్రపు టెస్ట్ చాలని ప్రభుత్వాన్ని అంగీకరింపజేసారు. ఆ టెస్ట్ ఇంగ్లీషు లేకుండా 4 పరీక్షలు, ఒక పరీక్ష తప్పినా మొత్తం సబ్జెక్టులలో 30% మార్కులు వస్తే పాసైనట్లేనని ఉత్తర్వులు సాధించడం చిన్న విషయం కాదు. ఈ ఉత్తర్వులతోనే సెకండరీ గ్రేడ్ టీచర్లసైతం హెడ్మాష్టర్ స్కేలు పొందడం గమనార్హం.

ఏ సమస్యనైనా, ఏ నియమనిబంధనలనైనా నిశితంగా పరిశీలించగల మేధస్సు వున్న రామిరెడ్డిగారు వాటిపై యిచ్చే విశ్లేషణలు కూడా ఎంతో ప్రత్యేకతను కలిగి వుండేవి. అట్టి

విశ్లేషణలతో ఆయన వ్రాసే వ్యాసాలు, ప్రచురించే పుస్తకాలు కార్యకర్తలకు కరదీపికలుగా ఉపయోగపడేవి. ఉపాధ్యాయులకు బదిలీల కోడ్ వుండ వలసిన ఆవశ్యకతను, మన రాష్ట్ర ఉపాధ్యాయులకు కూడా కేరళలోవలె రీగ్రూపింగ్ స్కేల్సు ఇవ్వాలనే డిమాండ్‌లోని హేతుబద్ధతను, భాషా పండితులకు అప్‌గ్రేడేషన్ స్కేళ్ళను మంజూరు చేయాలనడంలోని న్యాయబద్ధతను, ప్రభుత్వ - పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ నిబంధనలను అమలుపరచ వలసిన ఔచిత్యాన్ని తెలుపుతూ ఆయన వ్రాసిన విశ్లేషణాత్మక వ్యాసాలు, రచనలు అందుకు ఉదాహరణలుగా పేర్కొన వచ్చు. అవన్నీ ఇతర సంఘ నాయకులను, అధికారులను, ప్రభుత్వ నేతలను సైతం ఆలోచింపజేసేవి.

ఉద్యమవాణి అయిన ఐక్యఉపాధ్యాయలో ప్రత్యేకించి నియమనిబంధనలు, ప్రశ్నోత్తరాలు వంటి శీర్షికలను ఎంతో సమర్ధవంతంగా ఆయన నిర్వహించేవారు. అంతేగాదు ఉపాధ్యాయుల సర్వీస్‌కు సంబంధించిన పలు నియమనిబంధనల సారాంశాన్ని వివరించేవారు.

ఉమ్మడి రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్‌లో సంఘ కార్యాలయాన్ని నిర్మించాలనే ఆలోచన ఆయనదే. విజయవాడ నుండి హైదరాబాద్‌కు రాష్ట్ర ప్రధాన కార్యాలయం తరలింపులో ముఖ్యపాత్ర వహించారు. అంతేగాదు, అన్ని జిల్లా కేంద్రాలలో, ముఖ్యమైన ప్రాంతీయ కేంద్రాలలో యుటియఫ్‌కు కార్యాలయాలు నిర్మింప చేయడంలో కార్యకర్తలను ప్రోత్సహించేవారు. హైదరాబాద్, తిరుపతి, ఒంగోలు వంటి నగరాలలో కార్యకర్తలకు నివాస స్థలాలు ఉండాలనే ఆలోచనతో "ఉపాధ్యాయ సహకార గృహ నిర్మాణ సంస్థ"లను ఏర్పాటు చేసి వాటి ద్వారా భూమిని కొనుగోలు చేసి ఉపాధ్యాయులకు ప్లాట్లుగా విభజించి వారు ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సహించారు. రామిరెడ్డిగారి మరణానంతరం ఒంగోలులో వారు ఏర్పాటు చేసిన టీచర్ల కాలనీకి వారి గుర్తుగా 'దాచూరి రామిరెడ్డి నగర్' అనే పేరు పెట్టారు.

2000 సం॥లో జరిగిన యుటియఫ్ రజతోత్సవాలలో అధ్యక్షులుగా స్వచ్ఛందంగా తప్పుకుని యువ నాయకత్వానికి బాధ్యతలు అప్పజెప్పారు.

**ఐక్యఉద్యమాల్లో**

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాల ఆవశ్యకతను గుర్తెరిగి యుటియఫ్ ఉమ్మడి వేదికలుగా FAPTO(1977), JACTA (1991), CCRTU(1995), USPS (1998), ఉద్యోగ, ఉపాధ్యాయ జెఏసి (2000) మున్నగువాటి నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. యుటియఫ్ ప్రతినిధిగా రామిరెడ్డిగారు వాటన్నిటిలో గణనీయమైన పాత్ర నిర్వహించారు.

రాష్ట్ర స్థాయిలోనేగాక జాతీయస్థాయిలోను ఐక్య ఉద్యమాల ఆవశ్యకతను గుర్తించిన యుటియఫ్, 1997 మార్చిలో CCSTO



(కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ స్కూల్ టీచర్స్ ఆర్గనైజేషన్స్) ఏర్పాటులోను, అటు తదుపరి CCSTO స్థానంలో STFI స్థాపన (2000 ఆగస్టు 12)లోను ముఖ్యపాత్ర వహించారు. రామిరెడ్డిగారు తొలుత CCSTO కన్వీనర్‌గాను, తదుపరి STFI వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగాను, అటు తదుపరి అధ్యక్షునిగాను బాధ్యతలు చేపట్టి, జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ ఉద్యమం వేళ్ళూను కొనేందుకు విశేష కృషి చేశారు.

**సంక్షేమ పథకం రూపశిల్పి**

విద్యారంగ సమస్యల పరిష్కారంకోసం, ఉపాధ్యాయ హక్కుల కోసం నిరంతర పోరాటంతో పాటు సామాజికస్పృహ కలిగిన సంఘంగా, తన కార్యకర్తల, సభ్యుల కుటుంబాల సంక్షేమం కూడా యుటియఫ్ ప్రధాన లక్ష్యాలలో ఒకటిగా ఉండాలని రామిరెడ్డి గారు తలచారు. ఉద్యమంలో కీలకంగా పనిచేస్తూ అకాల మరణం చెందిన కార్యకర్తల కుటుంబాలతో బాటు విధి నిర్వహణ కాలంలో మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలను కూడా ఆదుకునేందుకు వీలుగా కుటుంబ సంక్షేమ పథకానికి రూప కల్పన చేసారు. సేవాదృక్పథం, సామాజికస్పృహ కలిగిన ఉపాధ్యాయులందరిని ఈ సంక్షేమ సంఘంలో చేర్చుకోవడం ద్వారా ఒక కుటుంబంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసారు. ప్రభుత్వ, ప్రవేట్ రంగాలలో ఉన్న అన్ని రకాల పథకాలకన్నా భిన్నంగా, మెరుగుగా ఉండే విధంగా పథకాన్ని రూపొందించారు.

రామిరెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా తొలుత ప్రకాశం, తూర్పుగోదావరి జిల్లాలు సంక్షేమ పథకాన్ని ప్రారంభించాయి. తర్వాతికాలంలో నెల్లూరు, చిత్తూరు జిల్లాలు కూడా ఈ పథకాన్ని అమలు చేసాయి. ఇప్పటికీ పథకాన్ని కొనసాగిస్తూ వందలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయి.

**శాసనమండలి సభ్యునిగా**

1982లో ఉపాధ్యాయునిగా స్వచ్ఛంద పదవీ విరమణచేసిన ఆయన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజక వర్గంనుండి ఎన్నికై 1985లో శాసనమండలి రద్దు అయ్యేవరకు కొనసాగారు. ఇటు రాష్ట్ర అధ్యక్షునిగాను, అటు శాసనమండలి సభ్యుడుగాను ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో అమరజీవి ఎంజె

మాణిక్యరావుగారి లాంటి నేతలతో కలిసి శాసనమండలి వేదికను వినియోగించు కోవడంలో విజయవంతులయ్యారు. శాసనమండలి 2007లో పునరుద్ధరించబడిన పిదప తిరిగి శాసనమండలి సభ్యునిగా ఎన్నికై 2011 వరకు కొనసాగిన ఆయన శాసనమండలి లోని 7గురు సభ్యులతో పిడిఎఫ్‌ను ఏర్పాటుచేసి, దాని ఫ్లోర్ లీడరుగా వ్యవహరిస్తూ అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

ప్రజా ఉద్యమాలలో నలిగిన వ్యక్తి కావడంతో ఎవరితో ఏ విధంగా ప్రవర్తించా లో ఆయనకు బాగా తెలుసు. కౌన్సిల్‌లో ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిప్పులు చెరిగేవారు. కౌన్సిల్ ముగియగానే బయటకు వచ్చి మళ్లీ సాదాసీదాగా అందరితో కలగలసిపోయేవాడు. అందుకే ఆయన ఎన్ని విమర్శలు చేసినా మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయన పట్ల గౌరవభావం కనబరిచేవారు.

కౌన్సిల్ జరిగే రోజుల్లో అసెంబ్లీ నుండి నేరుగా యుటియఫ్ ఆఫీస్‌కే వెళ్లేవారు. అంతేగాదు, ఏ ఊరుపోయినా, ఏ పట్టణానికి వెళ్లినా హోటల్స్‌లో బసచేసేవాడు కాదు. మొదట ఆ ఊరిలో యుటియఫ్ ఆఫీస్ ఉందేమో చూసేవారు. లేకపోతే ఉపాధ్యాయ ఇళ్లలోనే ఉండేవారు. తనకంచం తాను కడుక్కోవడం, తన బట్టలు తానే ఉతుక్కోవడం లాంటి పనులు పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు లాంటి ఉద్యమ నేతల నుండి నేర్చుకున్నారు.

ప్రపంచం గ్లోబల్ మార్కెట్‌లోకి ప్రవేశించినా గ్రామీణ ప్రాంతాలలో సంతల్లోకి వచ్చి కొనుక్కుపోయే పేదవారి జీవితంతో దేశ ఆర్థిక వ్యవస్థను లెక్కగట్టాలని వాదించేవారు. దేశంలో 70% పేదలుంటే ఆ వర్గాలకు చదువు ఎలా అందించాలి అని ఆలోచించేవారు. ఆ వర్గాలు చదువుకుంటేనే సమాజంలో మార్పు వస్తుందని బలంగా నమ్మిన వ్యక్తి రామిరెడ్డి. ప్రభుత్వాలు ఏ చర్యలు తీసుకుంటే అట్టడుగు వర్గాల దాకా విద్య పోగల్గుతుందో చర్చించేవారు. ప్రభుత్వ ఉత్తర్వులను అధ్యాయనం చేసిన శాసనాలను ఏ విధంగా ఇంటిగ్రేట్ చేయాలో, సామాజిక ఉద్యమాల ద్వారా రాష్ట్ర ప్రజలలో సమన్వయం ఎలా తీసుకురావాలో చెప్పేవారు.

**మంచి శిక్షకుడు**

అభ్యుదయ ఆశయాలతో స్థాపించబడిన యుటియఫ్ ఉద్యమం, కాలగమనంలో వచ్చే పలు ఆటుపోట్లను తట్టుకొని పురోగమించాలంటే సుశిక్షితులైన, త్యాగశీలులైన కార్యకర్తల అవసరం ఎంతో వుంటుంది. అటువంటి కార్యకర్తలను తయారుచేసు కోవడంపై రామిరెడ్డిగారు నిరంతరం దృష్టిపెట్టేవారు. విద్య, సామాజిక, ఆర్థిక అంశాలతో పాటు, వృత్తిపర నియమ నిబంధనలపై కార్యకర్తల అవగాహనను పెంపొందించ డానికి కార్యకర్తల శిక్షణా తరగతులను తరచు నిర్వహించడంపై ఆయన ప్రత్యేక శ్రద్ధ కనబరచేవారు. సమరశీల ఉద్యమంతో కార్యకర్తలు నిబద్ధతతో పనిచేయాలంటే అవసరమైన "వ్యక్తిత్వ వికాసం" పై కూడా ఆయన తరగతులను నిర్వహించేవారు.



**ఆదర్శ నాయకుడు**

ఆదర్శాలు వల్లించడంకాదు ఆచరించి చూపడం రామిరెడ్డి వల్లనే సాధ్యం. తొలుత 1959లో నెల్లూరు జిల్లా రాపూరు తాలూకా ఏపిఇటిఎఫ్ శాఖ ప్రధానకార్యదర్శిగా పనిచేసిన ఆయన ఉపాధ్యాయ ఉద్యమంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ ఉద్యమాల నాయకుడుగా ఎదిగి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. సమైక్య సంఘంగా యుటియఫ్‌ను రాష్ట్రమంతటా విస్తరింపజేయడంలో ఆయన చేసిన కృషి మరువలేనిది. వివిధ అభిప్రాయాలు గలిగి, వివిధ కేడర్లకు చెందిన ఉపాధ్యాయులను ఉద్యమంలో ఇముడ్చుకొని, వారిని కార్యకర్తలుగా తీర్చిదిద్దడంలో ఆయన చూపిన మెళకువలు అసాధారణంగా వుండేవి.

పర్యటనలకు వెళ్ళినా, ఉపాధ్యాయులు యుటియఫ్ కార్యాలయాల కు వచ్చినా వారి సమస్యలపై కూలంకషంగా చర్చించడం, సలహా ఇవ్వడంతోపాటు తాను స్వయంగా అధికారులకు ప్రాతినిధ్యాలు చేసి, సమస్యలు పరిష్కారానికి కృషి చేసేవారు. పర్యటనకు వెళ్ళేముందు తన కార్యక్రమాన్ని నిర్దిష్టంగా రూపొందించుకొని, దానిని ఆయా కార్యకర్తలకు తగినంత ముందుగా సమాచారం అందించేవారు. ఆయా సమావేశాల లో, సభలలో మాట్లాడం, కార్యకర్తలను చైతన్యవంతం గావించడం, ఆర్థిక వనరులను సమకూర్చు కోవడంలో మెళకువలను నేర్పడం, దాతలను కలవడం, కార్యకర్తల అవసరాలను తెలుసుకొని అవసరమైన సహకారాన్ని అందించడం, కార్యకర్తల ఇళ్ళలో బసచేసి, వారి కుటుంబాలు ఉద్యమానికి సహకరించేవిధంగా నచ్చజెప్పడం వంటి ఊపిరి సలపని కార్యక్రమాలతో మునిగితేలేవారు.

**అందరికీ ఆత్మీయుడు**

రామిరెడ్డిగారు కార్యకర్తలను ప్రేమించేవారు. వారిని అభిమానంతో ఆదరించే వారు, స్నేహపూర్వకంగా పలకరించేవారు. కనుకనే రాష్ట్రమంతటా వివిధ స్థాయిలలో పనిచేసే కార్యకర్తలేగాదు, సాధారణ ఉపాధ్యాయులు కూడా ఆయనను తమ ఆప్తుడుగా భావించేవారు.

ఉత్తమ వ్యక్తిత్వంగల రామిరెడ్డిగారు నీతి, నిజాయితీలకు నిలువుటద్దం వంటివారు. అంతేగాదు శారీరకంగా, మానసికంగా ఎంతో దృఢమైన వ్యక్తి ఆయన. ఆయన వ్యవహారశైలి కూడా ప్రత్యేక మైనదిగానే వుండేది. కార్యకర్తలపట్ల, నాయకులపట్ల ఎంత అభిమానం చూపేవారో, సందర్భంవస్తే అంత నిర్మొహమాటంగా వారి తప్పులను ఎత్తిచూపేవారు, సవరించుకోవడానికి వారికి అవసరమైన సూచనలు చేసేవారు.

**అమరజీవి రామిరెడ్డి**

రామిరెడ్డి ఒక ఉద్యమ నాయకునిగా విజయవంతమవడంలో ఆయన భార్య అనసూయమ్మ గారి సహకారం చాలా ఉంది. ఆమె ఆనారోగ్యం పాలయ్యాక జీవితాంతం తనకు సేవలు చేసిన భార్యకు తాను సేవలు చేయాల్సిన అవసరం ఏర్పడిందంటూ మరోదఫా ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయకుండా విరమించుకున్నారు. ఆమెకు చేయించని వైద్యం లేదు. చేయని ప్రయత్నం లేదు. ఏ భర్త చేయలేనంతగా ఆమెకు సపర్యలు చేసారు. అయినప్పటికి అనసూయమ్మగారి ఆరోగ్యం మరింత క్షీణించడంతో 2013లో మరణించారు. ప్రతియేటా ఆమె సంస్మరణ కార్యక్రమ నిర్వహణకు ఒంగోలులో తన పేరున ఉన్న ప్లాటును 10 లక్షల రూపాయాలకు అమ్మి జిల్లా సంఘానికి అందజేసారు.

రామిరెడ్డిగారి ఆరోగ్యం చాలా ధృడంగా ఉండేది. మనిషి కూడా ధృడంగానే వుండేవారు. కాని, భార్య మరణం వారిని కృంగదీసింది. మంతెన సత్యన్నారాయణ రాజు ప్రకృతి వైద్యం ఆశ్రమంలో ఒక నెల రోజులు వుండి 15 కేజీల బరువు తగ్గారు. ఆహారపు నియామాలు మార్చుకున్నారు. అయినా వారిలో పటిష్టత తగ్గడం, అలసట పెరగడంతో క్రమేణా వారి శక్తి సన్నగిల్లి ఆనారోగ్యం బారిన పడ్డారు. 2016లో వారి ఆరోగ్యం మరింత క్షీణించింది. 2016 మే 2వ తేదీన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

రామిరెడ్డి అనసూయమ్మ దంపతులకు పిల్లలు లేకపోవడంతో అనసూయమ్మ చెల్లెల కుమార్తె ప్రగతిని పెంచుకున్నారు. స్వంత కూతురిగా ఆమెను చదివించే బాధ్యత తీసుకోవడమే కాక అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తిగా తీర్చిదిద్దారు.

రామిరెడ్డి గారు ఆచరించిచూపిన ఆశయాల బాటలో ప్రకాశం జిల్లా కమిటీ, ప్రజా సంఘాలతో కలిసి "అమరజీవి దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం" ఏర్పాటు చేసి ప్రతి రెండు నెలలకు ఒకసారి పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నడుపుతున్నది. రామిరెడ్డిగారి వ్యక్తిగత జీవితం, ఉద్యమ జీవితం అందరికి ఆదర్శం.


**ఐక్యఉపాధ్యాయ**

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |


# వీధి బడి

- **చిలుకూరి శ్రీనివాసరావు,** కడియం (మం), తూ॥గో॥ జిల్లా

నాకు ఇంకా గుర్తే
మనసుకి ఊహలు మొలిచి
బడిబాట పట్టిన తొలిరోజుల్లో...
చేతులు పలవుల్లల కోసం
ఎంత ఆతృతగా ఎదురుచూసేవో!?
అవి నోట్లోనే కరిగేవో
దిద్దడంతోనే అరిగేవో
చిరుగుల పంట్లాం చిల్లుల్లోంచే
జారిపడేవో తెలీదు కాని,
రోజుకో కనికి మాత్రం మాయమైపోయేది
మట్టి పలక బీటలువాడినప్పుడల్లా
వీపు విమానం మోతెక్కేది
ఎంత లేదన్నా!
నాలుగైదు పలకలు పగిలితేనే
అక్షరాలు చేతికిగేవి
గబగబా అక్షరయజ్ఞాన్ని పూర్తి చేసేసి
అచ్చు పుస్తకాన్ని తిరగేయాలని
మనసెంత ఉవ్విళ్లూరేదో!?
గుణింత పదాలు వచ్చాక
అర్థ సంవత్సరం పూర్తయ్యాక
పాఠ్యపుస్తకం పట్టడం
జీవితం సాధించిన
తొట్ట తొలి విజయం



పుటలు తెరవగానే
కొత్త పుస్తక సువాసనలు గుర్తొస్తే
ఇప్పటికీ మనసంతా పరిమళతుళ్ళింతే
ఉత్సాహం ఉరకలేసినప్పుడల్లా
పేజీలు తిప్పుతూ
బొమ్మ వస్తుందా? లేదాంటూ
ఆడిన ఆటలకి పాఠ్యపుస్తకమంతా
కరతలామలకమైపోయేదిజ
నెమలి కన్నుకి తాటిపువ్వారం మేతేసి
పిల్ల నెమలీక కోసం
రోజుల తరబడి
పుస్తకాల్లో వెతుక్కోవటం
ఇప్పటికీ ఆశ్చర్యమే!
మిత్రుడు పెట్టిన కాకెంగిలి తాయిలం మధురం
భుజాలపై జట్లు కట్టిన స్నేహానికి
చేతివేళ్ళు పచ్చి కొట్టినప్పుడు కలిగిన బాధ
బంగారు బాల్యానికి తీపి గుర్తులు
ఈడు రాకుండా పాఠశాల ప్రవేశాలు
చేరిన రోజునే బ్యాగ్గు పుస్తకాలు
పాఠాలు పరిజ్ఞానం కాకుండా
సిలబస్ కోసం పరుగులు పెట్టించే ప్రకాష్లు
అదే పనిగా అక్షరాలు బుక్కించి
పరీక్షల్లో కక్కించే ఆధునిక పోకళ్ళు
ర్యాంకులూ,మార్కులూ తెచ్చినా?!
ఎన్నటికీ జ్ఞానాన్నిచ్చేది
విజ్ఞానాన్ని పంచేది
జ్ఞాపకాలు మిగిల్చేది
నా వీధి బడే!

చిన్నకథ

# ట్రైలర్

బార్బర్ షాపులోకి అడుగు పెడుతు న్నప్పుడు ఆ షాపు పక్కనే ఉన్న కొబ్బరి బొండాల బండీ అబ్బాయి ఎందుకలా జాలిగా, అదోలా నావైపు చూశాడో ముందు నాకు అర్ధం కాలేదు. షేవింగ్ అయిపోయేసరికి మాత్రం బాగా అర్థం అయింది. పనసకాయ చెక్కినట్టు నా ముఖం అంతా చేక్కేశాడు మా హైటెక్ బార్బర్ షాపు ఓనర్ కం వర్కర్. అక్కడితో ఆగేడా ! ఆ గాట్ల మీద దట్టంగా ఆఫ్టర్ షేవ్ లోషన్ పులిమేడు. మంటెక్కిపోయి "అబ్బ !" అన్నాను. హైటెక్ రేంజిలో డబ్బులు పుచ్చుకున్నాడు. అక్కడితో ఊరుకుంటే బాగుండును. " సార్ ! ఎలాగుంది సార్ మా షాప్‌లో సర్వీస్ ?" అనడిగేడు. నేనేదో చెప్పబోయేలోపే మళ్ళీ అందుకుని "సార్ ! ఇది ట్రైలర్ మాత్రమే సార్ ! ఈ మారు వచ్చినప్పుడు ఫుల్‌గా సినిమా చూపిస్తా సార్ ! తప్పకుండా రండి!" అన్నాడు. "మళ్ళీ నీ షాపుకి బుద్ధున్న వాడెవడన్నా వస్తాడా ?" అని మనస్సులో అనుకుని పైకి మాత్రం ఏడుపు లాంటి నవ్వు ముఖం మీదకి తెచ్చుకుని "తప్పకుండా " అని చెప్పి బైటపడ్డాను.

ఎండ పొద్దెక్కిందో ఏమో. కాస్తంత చెమట పట్టి ముఖం అంతా మంటెక్కిపోయింది. ఇంటికి రాగానే గబగబా స్నానం చేసేశాను. అయినా ఇంకా మంటగానే ఉంది. అప్పుడు సతీమణి వేడివేడిగా టిఫిన్ ప్లేట్ తెచ్చి నా ముందు పెట్టి గబుక్కున తిరిగి వంట గదిలోకి వెళ్ళిపోయింది. ఆ ప్లేట్‌లో ఘన, ద్రవ పదార్థాలకు మధ్యస్తంగా మూడో భౌతిక స్థితిలో ఉంది ఏదో పదార్థం. ధైర్యం చేసి నోట్లో పెట్టుకున్నా. గొంతు దిగనని మొరాయించింది. అప్పుడు వంటింట్లోంచి తిరిగి వచ్చి, గరిటె ఉన్న చేతిని నడుంమీద వయ్యారంగా ఆన్చి, "ఎలా ఉంది ?" అనడిగినట్టు కళ్ళెగరేసింది. నేనేం చెప్పాలి ? అది స్వీటో, హాటో తెలియడం లేదు. ఒకవేళ అది స్వీటే గనుక అయితే, అందులో ఉప్పు ఎక్కువైన ఫీలింగ్ నాకు ఎందుకు కలుగుతోంది? తెలియడం లేదు? ఏదో ఒకటి తొందరపడి చెప్పానే అనుకోండి, నా కుటుంబ జీవితం మీద పడనున్న తక్షణ, దీర్ఘకాలిక ప్రభావాలు ఏ విధంగా ఉండవచ్చు? ఇలా నాలో నేను మధన పడుతూ, ఆ పదార్థాన్ని తినలేక, మానలేక గింజుకుంటున్నప్పుడు ఆవిడే అంది: " చాలా రోజులుగా నా పాత వంటలు తిని తిని బోరెత్తిపోయి వుంటారని, యూ ట్యూబ్ చూసి మరీ ఈ కొత్తరకం గుజరాతీ వంటకం చేసేను. దీనిపేరు ధోక్‌లా. ఇప్పుడు మీరేం చెప్పనక్కర్లేదు. ఇది ట్రైలర్ మాత్రమే. అసలు వంట మును ముందు ఉంటుంది లెండి" అని హామీ ఇచ్చేసింది. నెత్తిమీద పడిన పిడుగును తట్టుకునే ప్రయత్నం చేస్తూనే నెమ్మదిగా అడిగేను "దీని పేరేమిటి?" మళ్ళీ చెప్పింది. ఇది గుజరాతీ వంటకం. దీని పేరు ధోకలా" అంది ఆవిడ. ఇంత చెప్పింది కాని అది స్వీటో హాటో మాత్రం చెప్పలేదు, నాకు తెలియనూ లేదు.

ఇంతలో హాఫ్ ఎగ్జామ్స్ రాసిన మా పుత్రరత్నం వచ్చేడు. వస్తూనే చేతిలో ఉన్న రిపోర్టు కాగితాన్ని నాకిచ్చేడు. "ఎలాగుంది నా పెర్ఫార్మెన్స్ ?" అన్నట్టు కళ్ళెగరేసి లోపలికి వెళ్ళేడు. ఎంత వెతికినా అందులో ఒక సబ్జెక్టులోనూ పాసుమార్కులు కూడా కనపడడం లేదు. నాకు అరికాలి నుండీ కాలిపోయింది. గబగబా లోపలికి వెళ్ళేను. అక్కడ విలాసంగా మంచం మీద పడుక్కుని సెల్‌ఫోన్‌లో చాటింగ్ చేస్తున్నాడు వాడు. ఆ సెల్‌ఫోన్‌ని వాడి నుంచి లాక్కున్నాను. "సీరియస్‌గా చాటింగ్ చేస్తూంటే మధ్యలో ఏమిటి నాన్నా నీ గొడవ ?" అన్నట్టు చూసేడు వాడు. "ఏమిట్రా? ఇంత దరిద్రంగా ఉన్నాయేమిట్రా నీ మార్కులు?" అని అడిగాను. "అబ్బ! అది ఒట్టి ట్రైలర్ మాత్రమే నాన్నా, రేపు ఫైనల్ ఎగ్జామ్‌లో చూపిస్తా అసలు సంగతి" అన్నాడు వాడు ఏ మాత్రమూ జంకు లేకుండా. "ఏవిట్రా నువ్వు చూపించేది ? ఏడాదిపాటూ చదువు అయిపోయిన తర్వాత రాసిన పరీక్షలు రా ఇవి. కొద్ది వారాల తర్వాత రాసే ఫైనల్‌లో నీ పెర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతోందో చెప్పే హాఫ్ పరీక్షలు రా. దీనిలోనే నీ మార్కులు ఇలా తగలడ్డాయంటే ఇక ఫైనల్ గురించి హోప్ ఏముంటుందిరా ?" అని గట్టిగా మందలిచేను.

ఇదిగో ! ఆ టైమ్‌కి వచ్చేడు మా కొలీగ్ హనుమాన్లు. వస్తూనే, ఏంటి రామారావ్! మాంఛి హుషారుమీద ఉన్నట్టున్నావే! అన్నాడు. నా మంట వీడికి హుషారుగా కనిపించిందా ? అని లోపల్లోపలే గొణుక్కుని, "రా హనుమాన్లూ" అని ముక్తసరిగా ఆహ్వానించేను. కూర్చోగానే మొదలెట్టేడు నిన్న రాత్రి మన దేశ నాయకుడు ఇంటర్వ్యూ విన్నావా? చాలా గొప్పగా చెప్పేడు సుమా, ఏదైనా గాని, గొప్ప మాటల మాంత్రికుడు " అన్నాడు. నేనేదో అడగబోయే లోపే మళ్ళీ అందుకున్నాడు "పదేళ్ళలో ఏం చేసేడో చెప్పడానికి ప్రయత్నించలేదు చూడూ, అదీ నాకు మహా బాగా నచ్చింది. గొప్పలు చెప్పుకోవడం బొత్తిగా ఆయనకి ఇష్టం లేదు సుమా. ఎంత నమ్రత! అన్నాడు. ఏం చేసేడని చెప్పుకోడానికి? అని నేననబోయేను. మళ్ళీ అందుకున్నాడు. ఒక్క ముక్కలో చెప్పేసేడయ్యా ! ఇది ట్రైలర్ మాత్రమే అని! అసలు సినిమా అంతా ముందు ముందు చూపిస్తానన్నాడు" అన్నాడు హనుమాన్లు ఒక తన్మయత్వంలో.

నాకు ఇంక కోపం ఆగలేదు. చాల్చాల్లేవయ్యా! మనం ఓట్లేసేది ఐదేళ్ళ పదవీ కాలానికి. ఐదేళ్ళూ పూర్తవగానే ఆ పాలన సవ్యంగా ఉందీ లేదా అన్నది తీర్పు చెప్పేస్తాం. పదవిలోకి కొత్తగా వచ్చినవాడికి మూడు నెలలో, ఆర్నెలలో వ్యవధి ఇస్తాం. అదే ట్రయల్ అంతే కాని ఏకంగా పదేళ్ళపాటు అధికారం వెలగబెట్టి దేశాన్ని, మరీ ముఖ్యంగా మన రాష్ట్రాన్ని ఇంతగా దిగజార్చిన తర్వాత ఇదంతా ట్రైలర్ మాత్రమే అని అడ్డగోలుగా మాట్లాడ్డానికి అతగాడికి నోరెలా వచ్చింది? అతగాడు సరే, నీ బుద్ధి ఏమైంది? నీ ఉద్యోగానికి ప్రొబేషన్ పీరియడ్ ఆర్నెల్లు. ఆ పీరియడ్‌లో నీ పని బాగులేకపోతే పీకి పడేస్తారు. అంతే కాని పదేళ్ళ పాటు ప్రొబేషన్ ఎవరన్నా ఇస్తారా? మళ్ళీ ట్రైలర్ అన్న మాట వినపడిందో ! జాగ్రత్త !" అన్నాను. దెబ్బకి హనుమాన్లు లంఘించేడు. మా వాడు సెల్‌ఫోన్ పక్కన పెట్టి పుస్తకాలు ముందేసుకుని కూచున్నాడని, నా సతీమణి గుజరాతీ వంటకాల ఊసెత్తడం మానేసి గోంగూర పచ్చడి తయారీలో పడిందని వేరే చెప్పాలా?

**– సుబ్రమణ్యం (ప్రజాశక్తి సౌజన్యంతో)**



# మేనిఫెస్టో
## ఎలా ఉండాలంటే!?



కె.ఎస్.ఎస్.ప్రసాద్
యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

ఎన్నికలు వచ్చిన ప్రతీసారి వివిధ రాజకీయ పార్టీలు తాము అధికారంలోకి వస్తే ఎలా దేశాన్ని, రాష్ట్రాలను అభివృద్ధి చేస్తారో, ప్రజలకు ఏమేమి హక్కులు, రాయితీలు కల్పిస్తారో ప్రణాళికలు విడుదల చేయడం పరిపాటి. ఈ ప్రణాళికలకే "మేనిఫెస్టో" అని పేరు.

2024 సార్వత్రిక ఎన్నికలు ప్రారంభమయ్యాయి. పార్లమెంట్‌కే కాక, మన రాష్ట్ర అసెంబ్లీకి కూడా ఒకేసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే జాతీయ, ప్రాంతీయ పార్టీలు వారి వారి మేనిఫెస్టోలు విడుదల చేసాయి. దాదాపు అన్ని మేనిఫెస్టోలలోనూ యువత, రైతులు, పేదలు, మహిళలను లక్ష్యం చేసుకుని అనేక పథకాలు, రాయితీలు ప్రకటించారు. అధికారంలో ఉన్నవారైతే తమ గత మేనిఫెస్టోలను 99% అమలు చేసేసామని, తమ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగిపోయిందని, తమను మరోసారి ఎన్నుకుంటే మరింత ముందుకు తీసుకుపోతామని చెబుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలు ఈ పాలనల్లో ప్రజలు ఎంతో నష్టపోయారని, అభివృద్ధి లేశమాత్రం లేదని, ఉపాధిలేక ప్రజలు ఎంతో నష్టపోయారని తాము అధికారంలోకి వస్తే అన్ని సరిచేస్తామని చెబుతున్నాయి.

75ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్య కాలం నాటికంటే ఎంతోకొంత అభివృద్ధి జరిగిందనేది కాదనలేము. కాని ఈనాటికీ 100% అక్షరాస్యత సాధించలేకపోయాము. మారుమూల గ్రామాలకు రోడ్లు, రవాణా, విద్యుత్ సౌకర్యాలు ఇప్పటికీ లేవు. వైద్య సదుపాయం అసలే లేదు. అందరికీ ఉపాధి అందని ద్రాక్షగా మిగిలిపోయింది. పేదరికం ఇప్పటికీ 70%పైనే ఉంది. సమసమాజ భావన ఊహల్లోనే మిగిలిపోయింది. కులం, మతం, విద్వేషాలు పెచ్చరిల్లుతూనే ఉన్నాయి. మహిళలకు రక్షణ లేదు. పేదలు నానాటికీ పేదలుగా మారుతుంటే ధనికులు మరింత సంపద ప్రోగేసుకోగలుగుతున్నారు. మధ్య తరగతి వర్గంగా ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు రెంటికీ చెడ్డ రేవడి గా మారుతున్నారు. దిగువ మధ్య తరగతి వర్గం క్రమంగా పేదరికంవైపు ప్రయాణి స్తోంది. కాని వీటినేమీ స్పృశించకుండా తమకు అనుకూలంగా ప్రజలను మార్చుకునేందుకు సంక్షేమ పథకాల పేరిట మభ్య పెట్టే కార్యక్రమాలకే రాజకీయ పార్టీలు పాల్పడుతున్నాయి. వ్యక్తిగత దుషణల చుట్టూ ప్రచారాన్ని కేంద్రీకరించి ప్రజల సమస్యలు చర్చకు రాకుండా తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మేనిఫెస్టో ఎలా ఉండాలి? దేనికి ప్రాధాన్యమివ్వాలి?

అందరికీ విద్య, ఆరోగ్యం, ఉపాధి నిజమైన అభివృద్ధికి సూచికలు. మరి వీటి పరిస్థితి దేశంలో, రాష్ట్రంలో ఎట్లుందో పరిశీలిద్దాం.

**విద్య :** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జాతీయ నూతన విద్యా విధానం-2020 పేదలకు విద్యను దూరం చేసేదిగా ఉంది. ప్రజల్లో అసమానతలు పెంచేదిగా వుంది. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రోత్సహించేదిగా లేదు. ప్రవేటు రంగానికే అనుకూలంగా ఉంది. ఇక రాష్ట్రంలో గత పదేళ్ల కాలంలో చేసిన ప్రయోగాలు, చేపట్టిన సంస్కరణలు విద్యారంగాన్ని నాశనం చేసాయి. గతంకంటే ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించింది అనడంలో సందేహం లేదు. అనేక పథకాలు అమలు చేయడంతోబాటు 'అమ్మఒడి' పేరుతో తల్లిదండ్రులకు డబ్బులు ఇస్తున్నది. అయితే రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియనట్లే రాష్ట్రం అనుసరించే సిలబస్ ఏదో కూడా చెప్పలేని స్థితి. విద్యార్థికి ఏ భాషలో చదువుకోవాలనే స్వేచ్ఛ లేదు. ఎవరినైనా మీ పిల్లలు ఏ మీడియంలో చదువుతున్నారంటే అది తెలుగు మీడియమో, ఇంగ్లీషు మీడియమో చెప్పలేని స్థితి. ఏ ఒక్క గ్రామంలోనూ అన్ని సౌకర్యాలు, సరిపడనంతమంది టీచర్లు ఉన్న ఒక్క మంచి బడి లేదు. దాదాపు 15వేల పాఠశాలల్లో ఒక్కడే టీచర్. టీచర్లను పాఠాలు స్వేచ్ఛగా చెప్పుకోనివ్వకుండా ఒక ప్రక్క యాప్‌ల గోల, మరో ప్రక్క అధికారుల వేధింపులు. వెరసి గతంకంటే డ్రాపౌట్లు పెరిగాయి. కోట్లు కుమ్మరించామని చెప్పుకుంటున్నా పిల్లలు ప్రభుత్వ బడిలో చేరడం లేదు. లక్షల్లో విద్యార్థులు ప్రభుత్వ బడిని వీడిపోతున్నారు. అయినా ప్రభుత్వానికి పట్టడం లేదు.

**ఆరోగ్యం :** ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలంటే మంచి తిండి, త్రాగునీరు లభ్యం కావాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం మరో 5ఏళ్లపాటు 80కోట్లమంది ప్రజలకు తిండి గింజలు ఉచితంగా ఇస్తామంటున్నది తప్ప స్వేచ్ఛా విపణిలో అందరికీ తక్కువ ధరకు ఆహారం దొరికేలా ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పడం లేదు. పైగా పంట పొలాలను బీడులు చేస్తూ, వ్యవసాయాన్ని మార్కెట్ పరం చేసి రైతులను దెబ్బతీసేందుకు చట్టాలను రూపొందించింది. అలాగే 70ఏళ్లపైబడిన వారికి

'ఆయుష్మాన్‌భవ' పేరుతో ఉచిత వైద్యం అని ఊరిస్తోంది తప్ప అందరికీ మంచి వైద్యం అందించేలా ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరచే కార్యక్రమం చేపట్టడం లేదు. కరోనా సందర్భంలో ప్రజల ప్రాణాలు గాలిలో కలసిపోతుంటే చప్పట్లు కొట్టండి, దీపాలు వెలిగించండి... అంటూ పిలుపు ఇచ్చారే తప్ప కనీసం ప్రజలకు ఆక్సిజన్ సిలిండర్లు కూడా సరఫరా చేయలేకపోయారు. భవిష్యత్‌లో మరోసారి విపరీత పరిస్థితులు ఏర్పడితే ఏమి చేయాలనే ఆలోచన కూడా లేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతు భరోసా పేరిట బటన్ నొక్కుతుందే తప్ప రైతుకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పంటకు మద్దతు ధర, తక్కువ వడ్డీకి రుణాలు, ధరల స్థిరీకరణకు నిధి ఏర్పాటు వంటి వాగ్దానాలు చేసినా అమలు పరచలేదు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకంలో కొందరికే ఆరోగ్యం లభిస్తోంది. ఇప్పటికీ సరైన వైద్య సదుపాయం లేని గ్రామాలు వందలకొద్ది వున్నాయి.

**ఉపాధి :** దేశంలో ఇప్పటికీ 50% యువతకు ఉపాధి లేదు. ప్రతీ ఉద్యోగానికి వేలల్లో, లక్షల్లో పోటీ పడుతున్నారు. ఇచ్చేవి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు తప్ప రెగ్యులర్ ఉద్యోగాల భర్తీ అంతంత మాత్రమే. తక్కువ వేతనాలకే పోటీపడాల్సిన దుస్థితికి యువతను నెట్టేసారు. చివరకు 5000 రూపాయల ఉద్యోగానికి సైతం సిద్ధం కావడం, ప్రాణాలను సైతం పణంగా పెట్టి కిరాయి సైన్యంలో చేరడం నేటి దుస్థితికి అద్దం పడుతోంది. మరోవైపు అంతోఇంతో స్తోమత కలిగిన గ్రాడ్యుయేట్లు ఉపాధి కొరకు ప్రక్క దేశాలకు పోతున్నారు. ఏదో విధంగా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన వారికి రిటైరైన తర్వాత ఎటువంటి ఇబ్బంది లేకుండా బ్రతుకగలమనే భరోసా లేదు. పెన్షన్, గ్రాట్యూటీ వంటి సౌకర్యాలు భవిష్యత్‌లో ప్రశ్నార్థకమే.

**మన రాష్ట్రంలో పరిస్థితులు :** రాష్ట్ర విభజన జరిగి పదేళ్ళు గడిచాయి. ఈ కాలంలో రెండు ప్రభుత్వాలను చూసాం. ఏమి జరిగింది? ప్రస్తుతం మన పరిస్థితి ఎలా ఉందంటే....

గొప్ప రాజధాని పేరుతో జరిపిన హడావిడి చివరకు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసింది. ప్రాజెక్టులు వచ్చేస్తున్నాయి.. ఉపాధి వచ్చేస్తుంది.. అంటూ జరిగిన హడావిడి చివరకు రాష్ట్రం నుండి ప్రాజెక్టులు తరలిపోయేలా చేసింది. పదేళ్ళపాటు ప్రత్యేకహోదా తెస్తామని పలికిన బీరాలు, చేసిన బాసలు పత్తాలేకుండా పోయాయి సరికదా ... ఉన్న ఒక్క పెద్ద పరిశ్రమనూ పోగొట్టుకునే పరిస్థితి... రాష్ట్రానికి వరప్రదాయిని "పోలవరం ప్రాజెక్టు" ఇప్పటికీ పూర్తి కాలేదు.

ఉద్యోగాల కల్పన పేరుతో... రెగ్యులర్ నియామకాల స్థానే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు వచ్చాయి. అయినా పొట్టపట్టుకుని ఇతర రాష్ట్రాలకు తరలిపోయే నిరుద్యోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. సంక్షేమం పేరుతో పంచిన ఉచితాల సొమ్ము ప్రజల చేతిలో క్షణం కూడా నిలవడం లేదు సరిగదా... ఈ పేరుతో చేసిన అప్పులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నాయి. విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేస్తున్నాయి.

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు దాటినా... ఇప్పటికీ విద్యుత్ సదుపాయం, వైద్య సౌకర్యం లేని గ్రామాలు ఉన్నాయంటే మన జీవితాలు బాగుపడినట్లేనా? కాని, రాష్ట్రాన్ని పాలించిన పార్టీలు మేము ఎక్కువ అభివృద్ధి చేసామంటే ...మేమే ఎక్కువ చేసామంటున్నారు. మీరు దొంగలంటే... మీరు దొంగలని దెబ్బలాడుకుంటున్నారు. ఒకరితో ఒకరు పోటీపడి పథకాలు ప్రకటిస్తున్నారు తప్ప ... నిజమైన అభివృద్ధి దిశగా ఏ ఒక్కరూ మాట్లాడడం లేదు.

అభివృద్ధి పేరిట ప్రకటించే గణాంకాలన్నీ ఆర్థికపరమైన అంకెలే తప్ప వాస్తవ పురోగతి లేదు. ఉచితాలు పంచే ఆలోచనే తప్ప ఉపాధి మెరుపరిచే ఆలోచన లేదు.

*ఉచితంకన్న ఉపాధి ముఖ్యం. ఉపాధితోనే గౌరవప్రదంగా బ్రతికే అవకాశం కావాలి. మంచి విద్య, ఆరోగ్యం, ఉపాధి లక్ష్యాలుగా మ్యానిఫెస్టోలు ఉండాలే తప్ప .... మోసపుచ్చే, మభ్యపెట్టే మ్యానిఫెస్టోలు మనకు వద్దు...*

**మ్యానిఫెస్టో ఎలా ఉండాలంటే...**

- ఆంధ్రప్రదేశ్ రాజధాని ఎక్కడో ప్రకటించాలి.
- పదేళ్ళపాటు ప్రత్యేక హోదా సాధిస్తామని ప్రకటించాలి.
- పెండింగ్ ప్రాజెక్టులు ఎప్పటి పూర్తి చేస్తారో స్పష్టంగా ప్రకటించాలి.
- విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని పరిరక్షిస్తామని ప్రకటించాలి.
- ఖాళీగా ఉన్న రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించాలి.
- అన్ని ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక ప్రభుత్వ ఆసుపత్రులను ఏర్పాటు చేస్తామని ప్రకటించాలి.
- రైతులకు సున్నా రేటు వడ్డీ రుణాలతోబాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. వ్యవసాయానికి అనుకూలమైన రైతు చట్టాలను అమలు పరచాలి.
- ధరలు తగ్గించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత మెరుగు పరచాలి.
- ప్రతి గ్రామంలో ఒక మంచి బడి... నచ్చిన మీడియంలో చదువుకునే స్వేచ్ఛ.... సకల సౌకర్యాలతో తగినంతమంది టీచర్ల ఏర్పాటు.
- చరిత్ర వక్రీకరణ లేని, మత విద్వేషాలు రగల్చని లౌకిక భావనలతో కూడిన విద్య అందిస్తామని ప్రకటించాలి.
- కాంట్రాక్ట్ ఉద్యోగ వ్యవస్థ రద్దు ... అందరినీ రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించాలి.
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మంచి వేతనాలతోబాటు పెన్షన్, గ్రాట్యూటీ ఇస్తామని ప్రకటించాలి.
- ఉద్యోగులకు సిపిఎస్, జిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరించాలి.

***ఇవన్నీ మ్యానిఫెస్టోలో చేర్చడంతోబాటు అమలు చేస్తామని ఎవరు మనకు నమ్మకం కలిగిస్తారో వారికే పట్టం కడదాం. మన ప్రభుత్వం ఎలా ఉండాలో మనమే నిర్ణయించుకుందాం.***




# పదవ తరగతి 2024 పరీక్షా ఫలితాలు – విశ్లేషణ



ఎన్.కుమార్ రాజా
ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు

పదవ తరగతి 2024 పరీక్షా ఫలితాలు ఈ సంవత్సరం ఏప్రిల్ 22న విడుదల అయ్యాయి. పరీక్షలు ముగిసిన 22 రోజుల్లోనే మూల్యంకనం పూర్తిచేసి, ఫలితాలు వెల్లడించడం గమనార్హం. ఈ సంవత్సరం జరిగిన పరీక్షా ఫలితాలు గురించి తెలుసుకుందాం.

పదవ తరగతి 2024 మార్చి పబ్లిక్ పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 6,16,616కు గాను 5,3,574మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణులైన వారిలో బాలుర శాతం 84.32% కాగా బాలికల శాతం 89.17% మొత్తంగా 86.69%. గత సంవత్సరం 72.26%గా ఉన్న ఉత్తీర్ణత ఈ సంవత్సరం 14.43% పెరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా 2803పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయి. గత సంవత్సరం 933 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధిస్తే, ఈ సంవత్సరం 1870పాఠశాలలు అధికంగా 100% ఉత్తీర్ణత సాధించాయి. 17పాఠశాలలు 'సున్న' ఫలితాలు సాధించాయి. గత సంవత్సరంకంటే ఈ ఏడాది పాఠశాలల సంఖ్య తగ్గింది.

**జిల్లాలవారీ ఫలితాలు :**

| Sl. No. | Name of the District | APRIL 2023 Pass % | MAHCH-2024 | | |
|---|---|---|---|---|---|
| | | | Appeared | Passed | Pass Percentage |
| 1 | PARVATHIPURAM MANYAM | 87.47 | 10443 | 10064 | 96.37 |
| 2 | SRIKAKULAM | 84.53 | 28745 | 26833 | 93.35 |
| 3 | YSR | 79.43 | 27729 | 25538 | 92.1 |
| 4 | Dr. B.R.AMBEDKAR KONASEEMA | 73.48 | 18787 | 17262 | 91.88 |
| 5 | VIZIANAGARAM | 76.66 | 23690 | 21752 | 91.82 |
| 6 | CHITTOOR | 69.53 | 20939 | 19113 | 91.28 |
| 7 | PRAKASAM | 73.74 | 29195 | 26630 | 91.21 |
| 8 | VISAKHAPATNAM | 82.68 | 28299 | 25794 | 91.15 |
| 9 | ASR | 61.41 | 10823 | 9843 | 90.95 |
| 10 | TIRUPATI | 75.7 | 26625 | 24151 | 90.71 |
| 11 | KRISHNA | 74.67 | 21112 | 19011 | 90.05 |
| 12 | ANAKAPALLI | 77.74 | 21169 | 18818 | 89.04 |
| 13 | NTR | 73.07 | 27899 | 24763 | 88.76 |
| 14 | BAPATLA | 75.31 | 16718 | 14743 | 88.19 |
| 15 | S P S R NELLORE | 75.61 | 27788 | 24500 | 88.17 |
| 16 | GUNTUR | 77.4 | 27178 | 23955 | 88.14 |
| 17 | ANNAMAYYA | 72.05 | 22240 | 19276 | 86.67 |
| 18 | PALNADU | 69.47 | 24959 | 21477 | 86.05 |
| 19 | NANDYAL | 60.39 | 23787 | 20367 | 85.62 |
| 20 | SRI SATHYA SAI | 61.81 | 21809 | 18419 | 84.46 |
| 21 | EAST GODAVARI | 70.32 | 23367 | 19441 | 83.2 |
| 22 | KAKINADA | 68.02 | 27671 | 22993 | 83.09 |
| 23 | WEST GODAVARI | 65.93 | 20785 | 17007 | 81.82 |
| 24 | ANANTAPURAMU | 66.25 | 30893 | 25003 | 80.93 |
| 25 | ELURU | 64.35 | 23163 | 18549 | 80.08 |
| 26 | KURNOOL | 60.58 | 30802 | 19242 | 62.47 |
| TOTAL | | 72.26 | 616615 | 53457 | 86.69 |

పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలో 26 జిల్లాల్లో అత్యధిక శాతం 96.37% సాధించి ప్రథమ స్థానం సాధించి ఈ సంవత్సరం కూడా తన స్థానాన్ని నిలబెట్టుకున్నది. కర్నూలు జిల్లా అత్యల్ప శాతం 62.47% ఉత్తీర్ణత సాధించి చివరి స్థానంలో నిలచింది.

**సబ్జెక్టుల వారీగా ఉత్తీర్ణత శాతం :**

| Subjects | MARCH -2024 | | |
|---|---|---|---|
| | హాజరైన వారు | ఉత్తీర్ణులైన వారు | ఉత్తీర్ణతా శాతం |
| Ist Language (తెలుగు) | 614819 | 593086 | 96.47 |
| 2nd Language(హిందీ) | 613684 | 609045 | 99.24 |
| 3rd Language(ఇంగ్లీష్) | 614164 | 605078 | 98.52 |
| గణితం | 615624 | 574567 | 93.33 |
| జనరల్ సైన్స్ | 615746 | 562127 | 91.29 |
| సోషల్ స్టడీస్ | 615255 | 586570 | 95.34 |

సబ్జెక్టుల వారీగా ఉత్తీర్ణత శాతం పరిశీలిస్తే ప్రథమ స్థానంలో హిందీ, తర్వాత స్థాయిల్లో వరుసగా ఇంగ్లీషు, తెలుగు, సోషల్, మాథ్స్, సైన్సు ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత శాతం గణణీయంగా పెరిగింది.

**మీడియం వారీగా ఉత్తీర్ణత శాతం :**

| మీడియం | హాజరైన | ఉత్తీర్ణులైన | ఉత్తీర్ణత |
|---|---|---|---|
| తెలుగు | 161881 | 115060 | 71.08 |
| ఇంగ్లీష్ | 450304 | 415743 | 92.32 |
| హిందీ | 12 | 12 | 100 |
| ఉర్దూ | 2616 | 2300 | 87.92 |
| కన్నడ | 658 | 374 | 56.84 |
| తమిళం | 260 | 246 | 94.62 |
| ఒడియా | 884 | 839 | 94.91 |

మీడియం వారీగా ఉత్తీర్ణత పరిశీలించినప్పుడు ఇంగ్లీషు మీడియం విద్యార్థులు 92.32%తో, తెలుగు మీడియం 71.08% ఉత్తీర్ణత కలిగి ఉన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే అన్ని మీడియాల్లో ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం పెరిగింది.

మొత్తం మీద ఈ సంవత్సరం ఫలితాల్లో అన్ని అంశాలలో మెరుగుదల కనిపిస్తున్నది. నూతనంగా ఏర్పడిన 26 జిల్లాల్లో పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం ఈ ఏడాది జరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా పలు ఉన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులు విలీనం చేసినప్పటికి తగిన వసతి సౌకర్యాలు, సబ్జెక్టు టీచర్ల కొరత, యాప్‌ల పనిభారం పెరిగినప్పటికి ఉపాధ్యాయుల కృషి వలన ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వచ్చాయి.

యుటియఫ్ ప్రచురణల కమిటీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా 10వ తరగతి విద్యార్థుల కోసం మోడల్ పేపర్స్ రూపొందించబడ్డాయి. ఈ మోడల్ పేపర్స్ విద్యార్థుల, ఉపాధ్యాయుల ఆదరణకు నోచుకున్నాయి. వీటి నుండి అత్యధిక సంఖ్యలో ప్రశ్నలు వచ్చినట్లుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలిపారు. ఉత్తీర్ణత శాతం పెరగడంలో యుటియఫ్ ప్రచురించిన మోడల్ పేపర్ల ప్రభావం కూడా ఉన్నది. మార్చి 2024, 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులందరికీ ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ అభినందనలు తెలియజేస్తున్నది.

# భారత్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మారినా 'పేదరికం పోతుందా...!?'



భారతదేశం ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందిస్తాం, 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది అని ఇటీవల వింటున్నాం. నిజంగా మూడొవ ఆర్థిక వ్యవస్థగా మారినా, మనదేశంలో పేదరికం పోతుందా అనేది బిలియన్ డాలర్ల ప్రశ్న...?. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా అనేక పార్టీలు పాలన చేసినా, అందరికీ విద్య, వైద్యం కనీసం తాగేందుకు నీళ్ల కూడా అందించలేని స్థితిలో దేశం వున్నది. ఈ వాస్తవాలు గ్రహించకుండా పాలకులు అంకెలు, సంఖ్యలు, ర్యాంకులు చూపెడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది అని చెప్పటం హాస్యాస్పదం.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1990 వరకూ కొంతమేరకు హరిత విప్లవం ద్వారా వ్యవసాయరంగం, అలాగే ప్రభుత్వ చొరవతో ఏర్పాటు చేసిన పరిశ్రమలు ద్వారా పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందింది. పంచవర్ష ప్రణాళికలు అమలు, బ్యాంకులు జాతీయకరణ, గరీబీ హటావో, ఉపాధి హామీ పథకం, ప్రభుత్వం రంగంలోనే విద్యా, వైద్య సేవలు అందించే పరిస్థితి కొంతమేరకు పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట లభించేది. అయితే, 1991 నుంచి సరళీకృత ఆర్థిక విధానాలు దేశంలో అమలు చేయడం ప్రారంభించిన నాటి నుంచి ప్రైవేటీకరణ అన్ని రంగాల్లో ప్రవేశించి ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేయడంతోపాటు పేద మధ్య తరగతి ప్రజల బ్రతుకులు భారంగా మారాయి. భారత రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాలు ముఖ్యంగా అందరికీ విద్య, వైద్యం వంటి రంగాలు నుంచి ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరిస్తూ, ప్రైవేటీకరణను ప్రోత్సాహస్తు న్నాయి.. దాదాపు యాభై శాతం పైబడి విద్యా వైద్య రంగాలు కార్పోరేట్ వ్యక్తుల సంస్థల్లో నడుస్తున్నాయి. దీంతో పేదలు, మధ్యతరగతి ప్రజలు, గిరిజనులు, మైనారిటీలకు విద్యా వైద్యం పెనుభారంగా మారింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లాయి. పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలు రోజు రోజుకు ఆకాశాన్ని తాకు తున్నాయి. పేద మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తి క్షీణిస్తుంది. వారి సంపాదన అంతా కనీస అవసరాలు తీర్చుకోవడానికి సరిపోవడం లేదు.



ఐ.ప్రసాదరావు
ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు

ప్రపంచ వ్యాప్తంగా అనేక సంస్థలు వివిధ అంశాలపై అనేక ర్యాంకులు, సూచికలు విడుదల చేస్తున్న సందర్భాల్లో మనదేశం చాలా వరకూ అట్టడుగు స్థాయిలో, చివరి ర్యాంకుల్లో వుంటున్నది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ సూచికలో మనదేశం 111వ స్థానంలో నిలిచింది. మానవ అభివృద్ధి సూచికలో 134వ స్థానంలో, అవినీతిలో 93వ స్థానం, ఆరోగ్య సూచిలో 66వ ర్యాంకు, సంతోషం (హేపీ) ఇండెక్స్ లో 126వ స్థానంలో, మహిళల భద్రత సూచీలో 128వ స్థానంలో , అక్షరాస్యతలో 76% శాతంతో 33వ స్థానంలో, పత్రికా స్వేచ్ఛ సూచీలో 161వ స్థానంలో, నిరుద్యోగంలో 86వ స్థానంలో ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రజలు వాస్తవాలు గ్రహించాలి.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాలు, ఆశ్రిత పెట్టుబడి దారి విధానాలు ప్రభుత్వాలు తలకెక్కించుకున్న తరువాత ప్రపంచీకరణ మోజులో ప్రైవేటీ కరణ, కాషాయీకరణ, వ్యాపారీకరణ దిశగా అన్ని రంగాలను మార్చేశారు. భారత రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక సామ్యవాద ఫెడరల్ ప్రజాస్వామ్య అంశాలను కాలక్రమేణా బలహీన పరస్తూ అధికారవే వరవూవధిగా ముందుకు సాగడం జరుగుతుంది. కేవలం అధికారం చేపట్టేందుకు వీలుగా ఉచిత సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు తప్ప నిజంగా ప్రజల అన్ని విధాలా స్వావలంబన సాధించే దిశగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టడం లేదు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఆశయాలు ముఖ్యంగా అసమానతలు, వివక్షతలేని సమ సమాజం ఏర్పడాలని అని తెలిపింది. కానీ పాలకులు కుల మత వర్గ లింగ జాతి ప్రాంతీయత వంటి ఆధారంగా సమాజంలో విభజన రేఖలు గీస్తూ, ఓట్లు దండుకునే స్థితికి దిగజారుతున్న వైనం హేయకరమైనది. దేశ ప్రజాస్వామ్యానికి చిహ్నం అయిన పార్లమెంటు, వివిధ రాష్ట్రాల శాసనసభల, శాసనమండలి సభ్యుల్లో దాదాపు సగం మంది నేర చరిత్ర కలిగిన వారు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఉంటు న్నారు. వ్యాపారవేత్తలే తమ స్వలాభం కోసం ప్రజా ప్రతినిధులుగా రావడం వల్ల దేశంలో సామాన్య ప్రజలకు అవసరమైన చట్టాలు, కనీస వేతనాలు, అవసరతలు తీర్చే చట్టాలు ఏలా వస్తాయి? సంపద కేంద్రీకరణ జరుగుతుంది.

ఇటువంటి పరిస్థితుల్లో వ్యవసాయం, పరిశ్రమలు, విద్య వైద్యం దాదాపు అన్ని రంగాల్లో ప్రైవేటీకరణలో ప్రవేశిస్తున్నాయి. సామాన్య ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులు బడా పారిశ్రామిక వేత్తలకు మాఫీల పేరుతో, రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వటం జరుగుతుంది. దీనికితోడు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, ద్రవ్యోల్బణం సామాన్య, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తుంటే భవిష్యత్తులో భారత్ మూడొవ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందినా పేదరికం పోతుందా...!? సమసమాజం ఏర్పడుతుందా...!? దేశం కోసం, పేద మధ్య తరగతి ప్రజల బాగు కోసం, ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికుల శ్రేయస్సు కోరేవారే ప్రజాప్రతినిధులుగా రావాలని అందరూ కోరుకోవాలి. నీతి, నిజాయితీ పరులకు చేయూత నివ్వాలి. సామాజికంగా బలపడడానికి ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక ఎన్నికలు. అందరూ నిజాయితీగా ఓటు వేయాలి. ఓటును సద్వినియోగం చేసుకోవాలి. మన దేశ స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థగా భారత్ పురోభివృద్ధి సాధించాలి అని ఆశిద్దాం.

# ప్రశ్నోత్తరాలు



E-Mail Id
ikyopadhyaya1975@gmail.com
నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న** : వేసవి సెలవులకు ముందు రోజుగాని, ప్రారంభం రోజుగాని పాఠశాలకు హాజరుకాకపోతే ఎలాంటి సెలవు పెట్టుకోవాలి? సఫిక్స్ ప్రిఫిక్స్ గురించి వివరించగలరు.

**– బి.కేశవరావు,** నెల్లూరు

**జవాబు** : ఎఫ్ఆర్ 82(ఎ) ప్రకారం 15 రోజులు మించిన సెలవును వెకేషన్‌గా పరిగణిస్తారు. కావున వేసవి సెలవులు వెకేషన్‌గా పరిగణించబడతాయి. ఆం.ప్ర. సెలవు నిబంధనలు రూల్ నం.12 మరియు 22ఎ ప్రకారం సెలవు నిబంధనలలో పేర్కొన్న సెలవును వెకేటేషన్‌కు ప్రిఫిక్స్ లేదా సఫిక్స్‌గా వాడుకొన వచ్చును. వేసవి సెలవులను ప్రిఫిక్స్ మరియు సఫిక్స్‌గా వాడుకోవచ్చని ఎడ్యుకేషన్ కమీషనర్ ఉత్తర్వులు ఎల్.డి.స్.నం.1933/జి3/83; తేదీ.30. 03.1984లో పేర్కొనడం జరిగింది. అనగా అర్ధ జీతపు / సంపాదిత / జీతనష్టపు సెలవులకు వేసవి సెలవులకు ప్రిఫిక్స్ లేదా సఫిక్స్‌గా వాడుకొనవచ్చును.

**ప్రశ్న** : మే 25వ తేదీన విదేశాలకు వెళ్ళటానికి ఎన్‌ఓసి తీసుకుని ఉన్నాను. ఇప్పుడు ఎన్నికల కోడ్ వచ్చిన కారణంగా వెళ్ళ అవకాశం. ఉంటుందా? జూన్ 4 వరకు ఆగాలా?

**– ఎన్.మార్కండేయులు,** విజయనగరం

**జవాబు** : మే 13న మన రాష్ట్రంలో ఎన్నికల జరుగుతాయి కాబట్టి ఆ తేదీ తరువాత విదేశాలకు వెళ్ళటానికి ఇప్పటికే అనుమతి పొందిన వారి విషయంలో ఎలాంటి అభ్యంతరము ఉండదు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు సస్పెన్షన్‌కి గురయ్యాడు. అతను నిర్దోషి అని కోర్టు తీర్పు చెప్పింది. కాని జిల్లా విద్యా శాఖాధికారు గారు క్యూములేటివ్ ఎఫెక్ట్‌తో రెండు ఇంక్రిమెంట్లు నిలుపుదల చేసారు. ఏమి చేయాలి?

**– బి.సిహెచ్.రామసీత,** శ్రీకాకుళం

**జవాబు** : కోర్టు తీర్పును ఉటంకిస్తూ ఉన్నతాధికారులకు అప్పీలు చేయండి. ఫలితం లేకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించండి.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు 17 సంాల సర్వీసు పూర్తి చేసిన తదుపరి పదోన్నతి వచ్చింది. అతను క్రింది పోస్టును రివర్షన్ తీసుకుంటే 18 సంాల ఇంక్రిమెంటు ఇస్తారా?

**– ఎన్.డి.ఎల్.శర్మ,** విశాఖపట్నం

**జవాబు** : ఆ అకాశం లేదు. క్రింది పోస్టుకు రివర్షన్ తీసుకున్న తర్వాత తదుపరి ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళ ఇవ్వరు.

**ప్రశ్న** : ఒక ఉద్యోగి జీత భత్యముల నుండి మినహాయింపు చేయవలసిన దానికన్నా ఎక్కువ ఆదాయపు పన్ను మినహాయించారు. ఆ సొమ్ము తిరిగి వస్తుందా?

**– బి.ప్రవీణ్‌కుమార్,** చిత్తూరు

**జవాబు** : 4వ క్వార్టర్ టిడిఎస్ అయిపోయిన తర్వాత ఇ–ఫైలింగ్ చేసే సమయంలో రిఫండ్ క్లయిమ్ చేస్తే తిరిగి జమ చేయబడుతుంది.

**ప్రశ్న** : మే నెల జీతాల బిల్లులో డ్రాయింగ్ అధికారి ఎలాంటి విషయాలు పాటించాలి.

**– సిహెచ్.పద్మావతి,** అమలాపురం

**జవాబు** : గత ఏప్రిల్ 1వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు ఉద్యోగుల సర్వీస్ వెరిఫికేషన్ సేవా పుస్తకంలో నమోదు చేయాలి. ఆ మేరకు సర్టిఫికెట్ మే నెల జీతాల బిల్లులతో సమర్పించాల్సి ఉంటుంది.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు 30 సంాల సర్వీసు పూర్తి చేసిన తదుపరి 30.06.2018న పదోన్నతి పొందారు. ఆయనకు 30 సంాల ఇంక్రిమెంట్ వస్తుందా?

**– డి.కిషోర్‌బాబు,** విజయవాడ

**జవాబు** : 30 సంాల ఇంక్రిమెంట్ 01.07.2018న అదే కేడర్‌లో సర్వీస్‌లో ఉన్నవారికి మాత్రమే వస్తుంది. పై ఉపాధ్యాయుడు 01.07.2018 కన్నా ముందే కేడర్ మారినందున 30 సంాల ఇంక్రిమెంట్ రాదు.

**ప్రశ్న** : నేను సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. 18 సంాల ఇంక్రిమెంట్ తీసుకున్న తదుపరి స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి నిరాకరించారు. నాకు 12,18 సంాల స్కేళ్ళను రికవరీ చేయాలని ఖజానాధికారులు అంటున్నారు. వాస్తవమేనా?

**– ఎల్.సత్యనారాయణ,** బాపట్ల

**జవాబు** : ఆర్థిక శాఖ సర్క్యులర్ మెమో నం.216-ఎ/2/పిసి-11/ 2007-1; తేదీ.23.03.2007 ప్రకారం ప్రమోషన్ నిరాకరించినప్పుడు అలోపు పొందిన ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళను రికవరీ చేయరు. భవిష్యత్‌లో రావలసిన స్కేళ్ళను ఇవ్వరు.

**ప్రశ్న** : 24 సంాల స్కేలు పొంది పదోన్నతిపొందిన ఉపాధ్యాయుడు ఆప్షన్ సౌకర్యం ఉంటుందా? నార్మల్ ఇంక్రిమెంట్ కొనసాగుతుందా?

**– జి.మధుసూధనరావు,** కడప

**జవాబు** : 24 సంాల స్కేలు పొంది పదోన్నతిపొందిన ఉపాధ్యాయునకు పదోన్నతి రోజునే ఎఫ్ఆర్ 22ఎ (1) ప్రకారం ఫిక్సేషన్ చేయబడుతుంది. ఆప్షన్ వర్తించదు. క్రింది పోస్టులో నార్మల్ ఇంక్రిమెంట్ తేదీన ఎఫ్ఆర్ 31(2) ప్రకారం వేతన పున:స్థిరీకరణ జరుగుతుంది. అనగా నార్మల్ ఇంక్రిమెంట్ కొనసాగుతుంది.

# ఉద్యమ వార్తలు

**అనకాపల్లి**

ఏపియుటియఫ్ ఏర్పాటు చేయ దంలో సంఘం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి ప్రముఖ పాత్ర పోషించారని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి గొంది చిన్నబ్బాయి అన్నారు.

వెంకటస్వామి 23వ వర్ధంతి సందర్భంగా యుటియఫ్ అనకాపల్లి జిల్లా కార్యాలయంలో వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏవిఎస్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా చిన్నబ్బాయి మాట్లాడుతూ ఏవిఎస్ నిరాడంబర జీవితం గడుపుతూ, వందల కిలోమీటర్లు ప్రయాణించి, సంఘాన్ని విస్తృతపరిచారని, తన 14 సం౹౹ల సర్వీస్‌ను వదిలి సంఘ అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు ఏవిఎస్ అని అన్నారు.

జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఏవిఎస్ తన జీవితాన్ని సంఘానికి అంకితం చేసారని, ఉపాధ్యాయ సమాజం ఏవిఎస్‌కు ఋణపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాజేష్, జిల్లా కార్యదర్శులు జివిఎస్ ప్రకాష్, రమేశ్‌రావు, శేషుకుమార్, సీనియర్ నాయకులు దేముడు నాయుడు, కామరాజు, రామచంద్రరావు, ఆశ, ఝాన్సీ, సలీం, రవి తదితరులు పాల్గొన్నారు.




**అల్లూరి సీతారామరాజు**

**రంపచోడవరం :** ఐక్యఉపాధ్యాయ సంఘం కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తమ జీవితాలను, తమ ఉద్యోగాలను పణంగా పెట్టి కృషి చేసిన ఉద్యమ త్యాగధనుల స్ఫూర్తి బాటలో నడుద్దామని ఉభయగోదావరి జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా రంపచోడవరంలో మార్చి 30న అమర జీవులు కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి, వత్సవాయి సూర్యనారాయణ రాజు వర్ధంతి వేడుకలు యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణ కుమారి మాట్లాడుతూ వారు జీవితంలో సామాన్యంగా మెలుగుతూ అసమాన్యమైన సేవలందించారని కొనియాడారు. వారి ఆదర్శాలను నేటి ఉపాధ్యాయులు స్మరించుకోవాలని వారి స్ఫూర్తి బాటలోనే నడవాలని పిలుపునిచ్చారు.

జిల్లా అధ్యక్షులు నెల్సన్ బాబు, ప్రధాన కార్యదర్శి వి మహేశ్వర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఐక్యంగా ఉంటూ సంఘం ఇచ్చే ప్రతి పిలుపును అందుకొని స్పందిస్తే సమస్యలన్నిటినీ పరిష్కరించుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కే కృష్ణ, కార్యదర్శులు కే ఆదిరెడ్డి జి విశ్వరాజు, తేజా రావు, యు వెంకటనారాయణ, ఎస్ నాగేశ్వరరావు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాధ్యులు పాల్గొన్నారు.

**కూనవరం :** అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా పరిధిలో యు.టి.ఎఫ్.కూనవరం యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో చూచిరేవులగూడెం గ్రామంలో మార్చి 29న యుటిఎఫ్ వ్యవస్థాపక నాయకులు అమర జీవి అప్పారి వెంకటస్వామి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.



యుటిఎఫ్ మండలం అధ్యక్షులు ఎ.నాగేశ్వరరావు అధ్యక్షత సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యు. వెంకటనారాయణ మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి గారు 1974 నుండి 2000 వరకు నిర్విరామంగా 25 ఏళ్ల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, 2000 సంవత్సరము నుండి ఐక్యఉపాధ్యాయ మాసపత్రిక ప్రధాన సంపాదకులుగా పనిచేశారని పేర్కొన్నారు.కార్యకర్తల పరిజ్ఞానం కోసం నిరంతరం ఉద్యమ తరగతులు నిర్వహించే వారని, ఉపాధ్యాయులకు సామాజిక బాధ్యత ఉండాలని తరచూ పేర్కొనే వారని తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి పి.కన్నారావు మాట్లాడుతూ సంఘం కోసం 14 సం౹౹లు సర్వీస్ వదులుకుని ఉపాధ్యాయ ఉద్యమం కోసం ఎంతో త్యాగం చేసిన గొప్ప నాయకుడు అప్పారి అని పేర్కొన్నారు.

**కాకినాడ**



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కాకినాడ జిల్లా శాఖ అధ్వర్యంలో యూటీఎఫ్ సంఘ నిర్మాతలు అప్పారి వెంకటస్వామి (ఏవియస్), వత్సవాయి సూర్యనారాయణ రాజు (వియస్) జిల్లా వర్ధంతి సభ కాకినాడ యూటీఎఫ్ హెూంలో జిల్లా అధ్యక్షులు కె.వి.వి.నగేష్ అధ్యక్షతన మార్చి 25న జరిగింది.

ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా వచ్చిన యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ అప్పారి వెంకటస్వామి యూటీఎఫ్ సంఘాన్ని నిర్మించడానికి తన జీవితాన్ని త్యాగం చేశారని,అలాగే వత్సవాయి సూర్యనారాయణ అవినీతి అధికారుల గుండెల్లో సింహ స్వప్నంగా ఉండేవారని ఇలాంటి నాయకులను స్ఫూర్తిగా తీసుకుని యూటీఎఫ్ సంఘాన్ని బలోపేతం చేయడంలో కార్యకర్తలు మరింత చురుకుగా పని చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా "యూటీఎఫ్ ఉద్యమ విశిష్టత" అనే అంశంపై ప్రసంగించారు.

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి అన్నారాము మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి 14 సం॥లు సర్వీస్‌ను వదులుకొని ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడారు..ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుతం ఉపాధ్యాయులు రాబోయే పోరాటాలలో ఉపాధ్యాయులు మరింతగా పాల్గొనాలని పిలుపు ఇచ్చారు..

ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి ప్రభాకర వర్మ, జిల్లా ప్రధానకార్యదర్శి టి.రవి చక్రవర్తి,అసోసియేట్ అధ్యక్షులు వి.వి.రమణ, సహాధ్యక్షురాలు బి నాగమణి, గౌరవాధ్యక్షులు ఎం.వి.సాయిరాం, జిల్లా కార్యదర్శులు ఎస్.వీరబాబు, సీహెచ్ సూరిబాబు, టి సీతారామయ్య, పి.వి.వి.సత్యనారాయణ, ఎం.ఎస్. సి మూర్తి, జి నాగరాజు, టి సత్తిబాబు, కనకదుర్గా దేవి, రహిమాన్ బీ.ఎన్.గోవిందరాజులు, కె పెద్దిరాజు, గిరిధర్ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. యుటిఎఫ్ ఉద్యమ నిర్మాతలు అప్పారి వెంకటస్వామి, వత్సవాయి సూర్యనారాయణరాజు వర్ధంతి ఉత్సవాలు బివిఎం పాఠశాల సమావేశ మందిరంలో మార్చి 25న ఘనంగా జరిగాయి. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ నేతత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అప్పారి, వత్సవాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యవక్త ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యా వ్యవస్థ అంతా ప్రభుత్వ రంగంలోనే ఉంటేనే సమాజంలో అన్ని వర్గాలకు మంచి విద్య దక్కుతుందన్నారు. ఉపాధ్యాయులు హక్కుల సాధన కోసం పోరాడుతూనే విద్యా రంగ పరిరక్షణ కోసం కూడా ఉద్యమాలు చేయాలన్నారు. ఎప్పుడూ ప్రజలే ఉద్యమ నిర్మాతలన్నారు. అందుకే ప్రజలతో మమేకమవుతూ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థని దెబ్బతీసే జిఒ 117కి వ్యతిరేకంగా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు చేసిన బస్సు యాత్ర కొంతమేర ఫలితాన్నిచ్చిందన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ అప్పారి తన 14 ఏళ్ల సర్వీసును సంఘం కోసం త్యాగం చేశారని గుర్తు చేశారు. అప్పారి, వత్సవాయి తమ తుది శ్వాస వరకు సంఘం కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. వాళ్ల త్యాగాలను, కృషిని పోరాట పటిమను నేటి తరం ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

జిల్లా అధ్యక్షులు జయకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా ఐక్యతతో మెలుగుతూ నిబద్ధతతో కృషి చేసినప్పుడు మాత్రమే సరైన ఫలితాలు పొందగలమన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ ఒపిఎస్‌ను పునరుద్ధరించే పార్టీలకే ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతు ఉంటుందన్నారు.



జిల్లా సహాధ్యక్షులు శంకరుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు జాతీయంగా జరుగుతున్న పరిణామాలను, అంతర్జాతీయ పోకడలను గమనించాలన్నారు. మహిళా అసోసియేట్ విజయ గౌరి ఉద్యమ గీతాలను ఆలపించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఇవివిఎస్ఆర్. ప్రసాద్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ రూఫస్, మహిళా అసోసియేట్ శ్రీమణి, రాష్ట్ర కౌన్సిలర్ అనిత, రాష్ట్ర కార్యదర్శులు రమేష్, ప్రకాష్, శ్రీనివాస్, నాగభూషణం, భవాని, రమణ, రవి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇతర బాధ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**రాజమండ్రి :** రాష్ట్రంలో యూటీఎఫ్ ఉద్యమానికి,ఉపాధ్యాయ తేజానికి దిశా నిర్దేశం చేసిన అమరజీవి కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి స్ఫూర్తితో మనమంతా మెలుగుదామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణ కుమారి పిలుపునిచ్చారు. కామ్రేడ్ అప్పారి 23వ వర్ధంతి సభ తూర్పుగోదావరి జిల్లా శాఖ పక్షాన మార్చి 21న రాజమండ్రి యుటిఎఫ్ హెూమ్‌లో ఘనంగా జరిగాయి. జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు పి జయకర్ అధ్యక్షతన, జిల్లా ప్రధానకార్యదర్శి ఏ షరీఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అరుణ్ కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని అప్పారి సేవలను త్యాగాలను గుర్తుచేశారు.




అనంతరం అప్పారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ మహిళా నేతలు విజయ గౌరీ, శ్రీమణి, రాజేశ్వరి, అనిత తదితరులు అప్పారి సేవలను కీర్తిస్తూ ఉద్యమ గీతాలు ఆలపించారు. యుటిఎఫ్ రాష్ట్ర జిల్లా బాధ్యులు రూపస్, రమేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి**




యుటిఎఫ్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన అప్పారి వెంకట స్వామిని ఆదర్శంగా తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి గోపి మూర్తి అన్నారు. భీమవరం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో యూటీఎఫ్ భీమవరం డివిజన్ ఆధ్వర్యంలో యూటీఎఫ్ ఉద్యమ నిర్మాత, వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ మార్చి 22న ఘనంగా నిర్వహించారు.

జిల్లా కోశాధికారి సి.హెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి, జిల్లా ప్రధానకార్యదర్శి ఏ.కె.వి.రామభద్రం అప్పారి వెంకట స్వామి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గోపిమూర్తి మాట్లాడుతూ యుటిఎఫ్ 7000 సభ్యత్వంతో ప్రారంభమై లక్ష సభ్యత్వాన్ని చేరుకోవడంలో ఏవీఎస్ గణనీయమైన పాత్ర పోషించారని అన్నారు. సంఘ లక్ష్యాలకు అనుగుణంగా సంఘాన్ని తీర్చిదిద్దడంలో, కార్యకర్తలను తయారు చేయడంలో, సామాజిక కార్యకర్తలుగా మలచడంలో ఏవీఎస్ పాత్ర ఎనలేనిదని అన్నారు. 25 ఏళ్ల పాటు యూటీఎఫ్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, సంఘాన్ని ఉపాధ్యాయులకు అండగా ఉండేలా మలిచారని కొనియాడారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.కె.వి.రామభద్రం మాట్లాడుతూ ఏవీఎస్ నిజాయితీగా, క్రమశిక్షణగా, కార్యకర్త స్థాయి నుండి అగ్రనేత వరకు పట్టుదలతో పని చేశారని, కార్యకర్తలతోనూ వారి కుటుంబాల తోను సత్సంబంధాలు కలిగి, కుటుంబాలను సైతం ఉద్యమ కేంద్రాలుగా మలిచారన్నారు.

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.వి.వి.రామానుజరావు మాట్లాడుతూ ఏవీఎస్ 2000 సం॥ కాకినాడలో రజతోత్సవాలు విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. కార్యకర్తలను గుర్తించడం, ప్రోత్సహించడం, అవకాశాలు కల్పించడం, నాయకులుగా తీర్చిదిద్దడం ఆయన ప్రత్యేకత అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కె.ఎస్.సి.హెచ్. సాయి రామ్, సి.హెచ్.కుమార బాబ్జి, జి.రామకృష్ణంరాజు, కె.రామకృష్ణ ప్రసాద్, డి.ఏసుబాబు, రాష్ట్ర కౌన్సిలర్ జి.వి.వి.రామానుజ రావు, నాయకులు కె.త్రిమూర్తులు, బి.నాగబాబు, కె.శామ్యూల్ రాజు, వి.ఎస్.పి.శ్రీనివాస్, ఎం.ఎం.సి. హెచ్.ఎస్.శ్రీనివాస్, జి.వి.రమణ మరియు ఎన్.ప్రసాద్ బాబు ఎం.శివరామరాజు, పిల్లిశ్రీనివాస్, వై.తిలక్, కె.సత్యనారాయణ, జి.శంకర్ బాబు, విష్ణు ప్రసాద్, కె.రవిచంద్ర కుమార్, ఎం.చిన సత్య బాబు, కె.రామ్మూర్తి రాజు, బి.ఎ.సత్యనారాయణ పాల్గొన్నారు.

**కృష్ణ**



**అవనిగడ్డ :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యా వికాసానికి నిరంతరం కృషిచేసిన మహనీయుడు అప్పారి వెంకట స్వామి అని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు బి.కనకారావు కొనియాడారు. అవనిగడ్డ యుటియఫ్ మండల కార్యాలయం వద్ద యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కనకారావు మాట్లాడుతూ వెంకట స్వామి 14 సం॥ల సర్వీసు ఉండగా వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించి సంస్థ అభివృద్ధికి శ్రమించారన్నారు. ఈ సందర్భంగా తొలుత అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కె.జీవేంద్రరావు, గౌరవాధ్యక్షులు పి.వి.ఆంజనేయులు, సింహాద్రి, శ్రీనివాసరావు, కార్యదర్శి ఎ.సంధ్యారాణి, కె.రాజశేఖర్, కొల్లూరి శ్రీనివాసరావు, మోపిదేవి మండల ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.స్వామి, కోడూరు మండల శాఖ అధ్యక్షులు కొండవీటి అశోక్ పాల్గొన్నారు.

**గుంటూరు**

విద్య ప్రైవేటీకరణ సమాజ పతనానికి దారి తీస్తుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. ఆదిలక్ష్మి, యం.కళాధర్ అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర తొలి ప్రధానకార్యదర్శి అప్పారి వెంకట స్వామి 24వ వర్ధంతి సందర్భంగా స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి యుటిఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రైవేటు విద్యారంగం పెరిగిపోవటం ప్రమాదం అన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచటానికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేస్తూ, అవినీతికి వ్యతిరేకంగా యుటిఎఫ్ పనిచేయటం అప్పారి చూపిన మార్గం అని అన్నారు. పాలకపక్షం ఏదైనా ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడటమే అప్పారికి అర్పించే నివాళి అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, ఏఎల్ శివపార్వతి,జిల్లా కార్యదర్శులు జి. వెంకటేశ్వర్లు, యం. గోవిందయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు యం.కోటిరెడ్డి, కె.ప్రేమ్ కుమార్, యం. ధనరాజారావు, కె.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

**పల్నాడు**




పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో అప్పారి వెంకటస్వామి వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 14 సంవత్సరాల సర్వీసును సంఘం కోసం వదులుకున్న త్యాగ ధనుడు, తన జీవితాన్ని సంఘం కోసం అంకితం చేసిన వ్యక్తి అని, సంఘ నిర్మాణానికి, విస్తృతికి అహర్నిశలు కృషి చేశారన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ సారధి మాట్లాడుతూ వెంకటస్వామి గారి ఆర్థిక క్రమశిక్షణ, అంకితభావం కార్యకర్తలు అలవర్చుకోవాలని, వారు నేర్పిన పోరు బాటలో పనిచేద్దామని తెలిపారు. సీనియర్ కార్యకర్త చంద్రశేఖర్ మాట్లాడుతూ అమరజీవుల జయంతులు, వర్ధంతులు ప్రతి మండల కేంద్రంలోనూ జరగాలని, వారి త్యాగాలు, పోరాటాలు కార్యకర్తలలో స్ఫూర్తి నింపుతాయని, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో సహాయపడతాయని అన్నారు. జిల్లా సహాధ్యక్షులు ఎం.మోహన్‌రావు, శ్రీమతి భాగేశ్వరీదేవిలు మాట్లాడుతూ సీనియర్ నాయకుల త్యాగాల వలనే నేడు యుటిఎఫ్ సంఘం ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్ద సంఘంగా ఏర్పడిందని వారిలో అప్పారి ఒకరని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొని అప్పారి వెంకటస్వామి గారికి నివాళులు అర్పించాచారు.

**నెల్లూరు**




ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణంలో అలుపెరుగని పోరాటం చేసిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు అప్పారి వెంకటస్వామి అని మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు.

నెల్లూరు యుటిఎఫ్ భవన్ నందు జిల్లా అధ్యక్షులు వి.వి. శేషులు అధ్యక్షతన అప్పారి వెంకటస్వామి గారి 23వ వర్ధంతి కార్యక్రమము మార్చి 21న జరిగినది. ఈ సందర్భంగా విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగంలోనూ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలోను ఆనాటి ప్రభుత్వాల నిరంకుశ విధానాలను ఎండగట్టడానికి చారిత్రాత్మక అవసరంగా యుటిఎఫ్ ఆవిర్భావం జరిగిందని, ఆవిర్భావ ప్రధాన కార్యదర్శిగా సంఘ నిర్మాణంలోనూ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలోను, విద్యారంగ పరిరక్షణ లోనూ, రాజీలేని సమరశీల పోరాటాలు నడుపుతూ 25 సంవత్సరాల పైబడి సంఘానికి తన జీవితాన్ని సమర్పించి, సంఘం కోసం తన ఉద్యోగ జీవితాన్ని సైతం తృణప్రాయంగా వదిలివేసిన త్యాగధనుడు అప్పారి వెంకటస్వామి అని వారు కొనియాడారు.

యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబు రెడ్డి మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి ముందుచూపు, దార్శనికత, సంఘం పట్ల నిబద్ధత, అవినీతిపై రాజీలేని పోరాటాలు, ఉద్యమ స్ఫూర్తి అనేక సమస్యలకు పరిష్కారాలయ్యాని తెలిపారు. అప్పారి చూపిన ఆదర్శ మార్గంలో సమాజ అభివృద్ధికి విద్యారంగ అభివృద్ధికి,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటం కొనసాగించాల్సి ఉన్నదని తెలిపారు.

కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వి రమాదేవి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి. అచ్చయ్య, జిల్లా కోశాధికారి ఎ.మురళీధర్ రావు, జిల్లా కార్యదర్శులు ఎస్.కె. ఖాజావలి, ఎన్. సురేంద్రబాబు, జి. దయాకర్, కె. శ్రావణ్ కుమార్, కె. భారతి, ఎన్. మధుసూదన్ రావు, ప్రాంతీయ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిత్తూరు



**ఐరాల :** అమరజీవి యుటియఫ్ నాయకులు, వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి 23వ వర్ధంతి సందర్భంగా మార్చి 22న మండలంలోని యుటియఫ్ సభ్యులు ఏవివిస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఏకాంబరం మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి ఉద్యమ స్ఫూర్తిని, ఆదర్శ జీవితాన్ని, నిడారంబరతను చూసి ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయులు కూడా ఉద్యమ స్ఫూర్తితో నడుచుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల శాఖ అధ్యక్షులు సురేష్ బాబు, ప్రధానకార్యదర్శి లీలావతి, అరుణ్‌కుమార్, సరోజమ్మ, వాణి, రోజారాణి, కరుణ, రామచంద్రనాయుడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కడప

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణంలో అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ నాయకుడు అప్పారి వెంకటస్వామి అని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా, కడప జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు.

కడప యుటిఎఫ్ భవన్ నందు జరిగిన అప్పారి వెంకటస్వామి గారి 23వ వర్ధంతి కార్యక్రమ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగంలోనూ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలోను ఆనాటి ప్రభుత్వాల నిరంకుశ విధానాలను ఎండగట్టడానికి చారిత్రాత్మక అవసరంగా యుటిఎఫ్ ఆవిర్భావం జరిగిందని, ఆవిర్భావ ప్రధాన కార్యదర్శిగా సంఘ నిర్మాణంలోనూ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలోను, విద్యారంగ పరిరక్షణ లోనూ, రాజీలేని సమరశీల పోరాటాలు నడుపుతూ 25 సంవత్సరాల పైబడి సంఘానికి తన జీవితాన్ని సమర్పించి, సంఘం కోసం తన ఉద్యోగ జీవితాన్ని సైతం తృణప్రాయంగా వదిలివేసిన త్యాగధనుడు అప్పారి వెంకటస్వామి అని వారు కొనియాడారు.

కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, జిల్లా కార్యదర్శి సి.వి.రమణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, నాయకులు పోతురాజు చంద్రశేఖర్, గాజులపల్లె గోపీనాథ్, బత్తుల చంద్రశేఖర్, కె.జోజయ్య, బి.భాస్కర్ రెడ్డి, ఈశ్వర రావు, కృష్ణయ్య, నాయబ్ రసూల్, వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల



**డోన్ :** ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించడానికి తన వ్యక్తిగత జీవితాన్ని, తన 14 సం॥ ఉపాధ్యాయ జీవితాన్ని తృణప్రాయంగా వదిలేసిన మహోన్నత నాయకుడు అప్పారి వెంకట స్వామి అని యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, జన విజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా ప్రధానకార్యదర్శి మాణిక్యం శెట్టి, జిల్లా కార్యదర్శులు సుబ్బరాయుడు, నరసింహారెడ్డి,డోన్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, ప్యాపిలి మండల అధ్యక్షులు కృష్ణా నాయక్ కొనియాడారు.

అమరజీవి అప్పారి వెంకటస్వామి 23వ వర్ధంతి సందర్భంగా యుటిఎఫ్ డోన్ ప్రాంతీయ కార్యాలయంలో ముందుగా అప్పారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటి లక్ష్మయ్య వారసత్వంతో ప్రాథమిక ఉపాధ్యాయ ఫెడరేషన్ లో 1968 లో చీలికలు వచ్చిన సందర్భంలో చారిత్రక అవసరంగా యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావం జరిగిందని, సంఘం ఏర్పాటు చేయడంలో అప్పారి గారు ప్రధాన భూమిక పోషించారని గుర్తు చేశారు.

ఉపాధ్యాయులకు సంఘాన్ని మరింత దగ్గర చేర్చే ఉద్దేశ్యంతో ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రారంభించడం జరిగిందని సంఘం ఏర్పడిన తర్వాత మరుసటి సంవత్సరం లోనే ఎమర్జెన్సీ వచ్చినా లెక్క చేయక అధ్యాపక దర్శిని లాంటి పుస్తకాలు కూడా ప్రచురించడం జరిగిందని పేర్కొన్నారు. ఉద్యమాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విస్తరింప చేయాలనే ఉద్దేశంతో అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు.అప్పారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంజీవ రాయుడు, వేణుగోపాల్, నాగలక్ష్మయ్య, శ్రీనివాసులు, మద్దిలేటి, మురళి, రహీం, సుమన్, మధు, రామాంజనేయులు, రమేష్ నాయుడు,మధు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు



కర్నూలు కెకె భవన్లో యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అప్పారి వెంకటస్వామి 24వ వర్ధంతి సభ నిర్వహించారు. వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తిమ్మన్న అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ జయరాజు మాట్లాడారు. అప్పారి స్ఫూర్తి నేటికీ యుటిఎఫ్ నాయకులను నడిపిస్తోందని తెలిపారు. ఒక సంస్థకు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి 25 ఏళ్ల పాటు అదే బాధ్యతలో పనిచేసి, అత్యంత వైభవంగా రజతోత్సవాలను నిర్వహించారని చెప్పారు. తర్వాత తరానికి నాయకత్వ బాధ్యతలు అప్పగించిన అరుదైన నాయకులు వెంకటస్వామి అని తెలిపారు. 7 వేల సభ్యత్వంతో ప్రారంభమైన యుటిఎఫ్ వెంటకస్వామి నాయకత్వంలో లక్ష సభ్యత్వానికి చేరుకుందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 23 జిల్లాల్లోని అన్ని ప్రాంతాలకు వ్యాపించి ఉపాధ్యాయ సంఘాల్లో యుటిఎఫ్ అగ్రగామిగా నిలిచిందని తెలిపారు.

కార్యకర్తలకు సమస్యల పట్ల అవగాహన కల్పించేదిగా ఉండేదని, సమావేశం చివరివరకూ చర్చల సరళిని గమనిస్తూ వెంకటస్వామి ముక్తాయింపు కార్యకర్తలను ఆకట్టుకొనేదని కొనియాడారు. నాయకులు టిఎల్.నారాయణరెడ్డి, హనుమంతు, దుర్గాప్రసాద్, దొంతుల రాములు, కె.మోహన్, కాంతారావు, హనుమన్న పాల్గొన్నారు.



**ఎమ్మిగనూర్** : యుటిఎఫ్ ఉద్యమనేత అప్పారి వెంకట స్వామి ఆశయ సాధనకు కృషి చేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యకులు కె. సురేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక వీవర్స్ కాలనీ ఉన్నత పాఠశాలలో అప్పారి వెంకటస్వామి 24వ వర్ధంతిని జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.దావీదు అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కె.సురేష్ కుమార్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటిల్, పూర్వ జిల్లా అధ్యక్షులు జె. ఎల్లప్ప, జిల్లా కార్యదర్శులు దేవపాల్, నరసింహులు, ఆడిట్ కమిటీ సభ్యులు డి.కౌలన్న మాట్లాడారు. 25 ఏళ్ల పాటు యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా పనిచేసి సంఘ సభ్యత్వాన్ని 7 వేల నుంచి లక్షకు పెంచడంలో వెంకటస్వామి కృషి అమోఘమని తెలిపారు. వ్యక్తిగతంగా అనారోగ్య సమస్యలు తలెత్తినా భయపడకుండా ముందుకెళ్లేవారని చెప్పారు. వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రాజు, అల్లాబకాష్, చంద్రపాల్, ఎన్.నాగరాజు, ఎస్.ప్రసాద్, పాపయ్య, శివకుమార్, లక్ష్మన్న, విజయ్ కుమార్, రంగన్న పాల్గొన్నారు.




**విజయనగరం బాధ్యులపై కేసు కొట్టివేత** : 2017లో విజయనగరం కలక్టరేట్ ముట్టడి సందర్భంగా విజయనగరం జిల్లా నాయకత్వంపై పోలీసులు పెట్టిన కేసు జిల్లా కోర్టు కొట్టివేసింది. సుమారు 6 సం॥ల పాటు నడిచిన కేసు సరైన సాక్ష్యాధారాలు పోలీసులు సబ్మిట్ చేయని కారణంగా కేసు కొట్టివేయబడింది. సుదీర్ఘకాలంగా సాగిన ఈ కేసులో సమయం, సెలవులు, ఆర్థికంగా అన్నింటిని మన యుటియఫ్ నాయకత్వం ఎదుర్కొంది. చివరకు ఉపాధ్యాయ ఉద్యమమే విజయం సాధించింది.

ఈ కేసులో రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్, రాష్ట్ర మాజీ కార్యదర్శి కె.శేషగిరి, కె.విజయగౌరి, ఐక్యఉపాధ్యాయ సబ్ ఎడిటర్ కె.శ్రీనివాసరావులతో బాటు ఇతర ఉపాధ్యాయ సంఘాలకు చెందిన నాయకులు కలిపి మొత్తం 18మందిపై కేసు నమోదు చేసారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో పనిచేసిన లాయర్ సత్యం ఈ కేసును వాదించడం జరిగింది.

## అనంతపురం

అనంతపురం జిల్లా యుటియఫ్ ఆఫీసు నందు యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, అధ్యక్షులు గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి లింగమయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు నాగేంద్ర వివిధ మండలాల నాయకులు సంపత్ కుమార్, శ్రీరాములు, వెంకట నాయుడు, గంగాధర్, చంద్రమోహన్, చంద్రశేఖర్, శివ రుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

**ఉరవకొండ** : అప్పారి వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమాన్ని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం ఉరవకొండ నందు నిర్వహించారు. ఈ వర్ధంతి సభలో జిల్లా సహాధ్యక్షులు రామప్ప చౌదరి, జిల్లా కార్యదర్శి శేఖర్, విడపనకల్ ప్రధాన కార్యదర్శి రఘు, ఉరవకొండ అధ్యక్షులు శ్రీనివాసులు, వజ్రకరూరు కోశాధికారి వేణుగోపాల్, కార్యదర్శి మధుబాబు ఉరవకొండ జిల్లా కౌన్సిలర్లు బండయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**రాయదుర్గం**: యుటియఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు అప్పారి వెంకటస్వామి వర్ధంతిని యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం రాయదుర్గం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యుటియఫ్ కార్యదర్శులు రవికుమార్, హనుమంత్ రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, గుమ్మగట్ట ప్రధాన కార్యదర్శి భీమునిపల్లి నాగరాజ్, గుమ్మగట్ట కోశాధికారి ఎం.ఎల్.శ్రీనివాస్ కుమార్, రాయదుర్గం ప్రధాన కార్యదర్శి కె.ఆర్. మురళీకృష్ణ, సీనియర్ ఉపాధ్యాయులు ఎర్రిస్వామి, బి మాధవ మూర్తి, యుటియఫ్ సభ్యులు జి.పి. నాగేంద్ర, రామాంజనేయులు, వి.లక్ష్మీనారాయణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యమ వార్తలు

# జిల్లా సమావేశాలు

**అల్లూరి సీతారామరాజు**

**రంపచోడవరం** : ఉపాధ్యాయుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ పిలుపునిచ్చారు.

అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా పరిధిలో రంపచోడవరంలో మార్చి 24న రంపచోడవరం ప్రాంతీయ మండలాల యుటిఎఫ్ సమావేశం జరిగింది. సమావేశానికి ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 మండలాల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ బాధ్యులకు భవిష్యత్తు కర్తవ్యాలను వివరించారు. ఏజెన్సీలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నిటిని ప్రణాళికా బద్ధంగా పరిష్కరించాలని జిల్లా శాఖకు ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విల్సన్‌బాబు, జిల్లా కార్యదర్శులు విశ్వరాజు కే ఆదిరెడ్డి, కోశాధికారి కే కృష్ణ 11 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**చింతూరు** : గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు సంబంధించిన అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కారం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఏఎస్ఆర్ జిల్లా ప్రాంతీయ కార్యవర్గం సమావేశం చింతూరు యుటియఫ్ కార్యాలయంలో ఏప్రిల్ 5న జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతేడాది యుటిఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన పాఠశాలలో ఉన్న సమస్యలపై జీపు జాతా నిర్వహించిందని తెలిపారు. ఆ జాతాలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, అయినా నేటికీ కొన్ని సమస్యలు పరిష్కారం చేయలేదని అన్నారు.

జిల్లా అధ్యక్షులు వై.విల్సన్ బాబు మాట్లాడుతూ గిరిజన పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యా యుల పోస్టులు భర్తీ చేయాలని, భాషా వాలంటీర్లను పాఠశాల పున:ప్రారంభం నాటికే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు పండా కిష్టయ్య, ఆదిరెడ్డి కృష్ణ, సోడే నాగేశ్వరరావు, విశ్వరాజ్, సత్యనారాయణ, మండలాల నాయకులు పాల్గొన్నారు.

**కాకినాడ**



**తాళ్ళరేవు** : మార్చి 25న కాకినాడ యూ టీ ఎఫ్ హెూంలో తాళ్ళరేవు కార్యకర్తలకు సంఘ నిబంధనలపై శిక్షణ కార్యక్రమం జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు యన్.వెంకటేశ్వర్లు యుటిఎఫ్ సంఘం ఉద్యమ స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు తదితర అంశాలను వివరించారు. సర్వీస్ రూల్స్ పై జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఐ.ప్రసాదరావు శిక్షణ ఇచ్చారు. తాళ్ళరేవు అధ్యక్షుడు తాతారావు ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు ముందుగా ఆహ్వానం పలికారు. సుమారు 60 మంది ఉపాధ్యాయులు హాజరై, శిక్షణ పొందారు.

**కోనసీమ**

గడిచిన రెండు సంవత్సరాలుగా విద్యారంగంలో సంస్కరణలలో భాగంగా ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 117 వల్ల ప్రభుత్వం విద్యారంగ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా మారిందని, దీన్ని పున:సమీక్షించాలని అవసరమైతే రద్దు చేయాల్సిన అవసరం ఉందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం అమలాపురం టీచర్స్ హోమ్‌లో జరిగింది.

ఈ సందర్భంగా ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిఒ 117ని ప్రవేశపెట్టినపుడు ఇది విద్యారంగానికి తీవ్రమైన హాని చేకూరుస్తుందన్నారు. దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేసారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతిబసు మాట్లాడుతూ పాత పెన్షన్‌ని అమలు చేయాలని, 2003 డిఎస్ ద్వారా సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులందరికి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో జిల్లా అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి. సుబ్బారావు, అసోసియేట్ అధ్యక్షులు పి.సురేంద్ర కుమార్, ట్రెజరర్, సిహెచ్ కేశవరావు, జిల్లా కార్యదర్శులు జివి.రమణ, టి.దుర్గాప్రసాద్, వై. మురళీమోహన్, వైవిఎస్ఎన్ బాలాజీ, ఎన్.విశ్వనాధ్, రాయుడు వాస్, ఎం. ప్రదీప్ కుమార్ పెన్నాడ శ్రీనివాస్, బి.చంద్రకళ, కుడి పుడి శ్రీనివాస్, వి. రత్నం తదితరులు పాల్గొన్నారు

**గుంటూరు**

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడానికి ప్రత్యేక డ్రైవ్‌ని ఉపాధ్యాయులు నిర్వహించాలని యుటిఎఫ్ పిలుపునిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మార్చి 29న గుంటూరు ఉమ్మడి జిల్లా బాధ్యులతో సమావేశం జరిగింది.

విద్యారంగ సంస్కరణ పేరుతో ప్రభుత్వం తెచ్చిన విధానాలు, పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై ఒత్తిడి తెచ్చి కించపరుస్తున్నా, వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించు కోవడం, తల్లిదండ్రులతో కలిసి ముందుకు నడవటం ఉపాధ్యాయుల కర్తవ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమ కుమారి, రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ పాత పెన్షన్ని (ఓపిఎస్) పునరుద్ధరించాలని జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ ఇచ్చే వారికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు రాబోయే ఎన్నికల్లో బలపరచాలని కోరారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి జరుగుతున్న స్పాట్ కేంద్రాల్లో ఉపాధ్యాయులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో యుటిఎఫ్ గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల ప్రధాన కార్యదర్శులు ఎం.కళాధర్, జి.విజయసారథి, ఎ.శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా అధ్యక్షులు జె.వినయ్‌కుమార్, గుంటూరు జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**తిరుపతి**

యూటీయఫ్ కార్యకర్తల జీవితాలకు భరోసా నిస్తున్న కుటుంబ సంక్షేమ పథకాన్ని తిరుపతి జిల్లాలో సమర్థంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ సూచించారు. మార్చి 27న స్థానిక యూటీయఫ్ జిల్లా కార్యాలయంలో కుటుంబ సంక్షేమ పథకం అమలు గురించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వీసులో ఉండి అకాలమరణం చెందిన యూటీయఫ్ కార్యకర్తలకు అప్పటికప్పుడు ఒక లక్ష రూపాయలు చెల్లించడం వల్ల సదరు కుటుంబానికి పెద్ద అండగా ఉంటుందని చెప్పారు.

తిరుపతి జిల్లాలో ఈ పథకంలో 2000 మంది సభ్యులుగా చేరడం గొప్ప పరిణామమని కొనియాడారు. ఈ సమీక్షలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, సహాధ్యక్షులు సూర్యప్రకాష్, జిల్లా కార్యదర్శులు బండి మధుసూదన్ రెడ్డి, మోహన్ బాబు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**చిత్తూరు**

సిపిఎస్ రద్దు, జీఓ 117 రద్దు,పాఠశాలల విలీనం నిలుపుదల చేయడం, నెలనెలా జీతం సమస్యలతో పాటు, ప్రభుత్వ విద్యా రంగంను కాపాడేవారికే ఉపాధ్యాయులు మద్దతు ఇవ్వాలని యూటీఎఫ్ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు కోరారు.

యూటీఎఫ్ చిత్తూరు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏప్రిల్ 14వ తేదీ జరిగింది. ఈ సందర్భంగా నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గడచిన విద్యాసంవత్సరం బోధన పనికంటే బోధనేతర పనులకు ఉపాధ్యాయులను వినియోగించడం వల్ల తీవ్రమైన ఒత్తిడితో పనిచేశారని అన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి ప్రత్యేక డ్రైవ్ ఉపాధ్యాయులు చేపట్టాలని కోరారు.

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ ఎస్ నాయుడు, జీవి రమణ మాట్లాడుతూ యూటీఎఫ్ స్వర్ణోత్సవాలు సంవత్సరంలో జరిగే సంబరాలు విజయవంతంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. సోమశేఖర నాయుడు, ఎన్. మణిగండన్, నాయకులు సుధాకర్ రెడ్డి, పిఆర్ మునిరత్నం రెహానా బేగం, రఘుపతి రెడ్డి, దీనావతి, సి.పి.ప్రకాష్, రెడ్డప్ప నాయుడు, దక్షిణామూర్తి, సరిత, ఏకాంబరం, ఈశ్వర్ మహేంద్ర, పంటపల్లి సురేష్, గణేష్ కుమార్, శశి కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, సాధన కుమార్, వంశీకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**కడప**

ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ బకాయిల చెల్లింపులు, సరెండర్ లీవ్ బకాయిల సంగతేంటని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 25 వేల కోట్ల రూపాయలు అన్ని రకాల బకాయిలలో 5500 కోట్ల రూపాయల బకాయిలను మార్చి ఆఖరిలోగా చెల్లిస్తామని ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. హామీ మేరకు ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ బకాయిలను కొంతమేరకు చెల్లించిందని, అయితే ఇచ్చిన హామీ మేరకు పూర్తిస్థాయిలో బకాయిలను చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు.

జేఏసీ సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు సరెండర్ లీవ్ బకాయిలతో పాటు, డి.ఏ, పిఆర్సీ బకాయిలను తక్షణమే ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ గోపవరం మండల అధ్యక్షులు వీరదాసరి క్రిష్టఫర్ పాల్గొన్నారు.

**శ్రీసత్యసాయి**

యుటియఫ్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణ యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.జయచంద్ర రెడ్డి సుధాకర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని కోరారు. రెండు దశాబ్దాల కాలంగా యుటియఫ్ స్వతంత్రంగాను, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల కార్యాచరణలోను మండల స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకూ అనేక పోరాటాలు చేస్తున్నదని వారు తెలియచేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర శాఖ ప్రచురించిన జిపిఎస్ అవగాహన కరదీపికను విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కె.భూతన్న, కోశాధికారి డి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు తహీర్ వలీ, కె. శివ శంకర్, సి. లక్ష్మి నారాయణ, జి.సి. నరేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అజం భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ వార్తలు

**శ్రీకాకుళం**

**నరసన్నపేట** : రాజ్యాంగ నిర్మాణ సారధి డా॥ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు శిరోధార్యమని వక్తలు అన్నారు. ఈ మేరకు అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని డా॥ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించి, దేశం ప్రగతిపదంలో నడిచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు.




ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు టి.సుధీర్‌కుమార్, సహాధ్యక్షులు ఆర్.బాబూరావు, పి.తిరుమలరావు, పోలాకి మండల అధ్యక్షులు ఎస్.రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




**తూర్పుగోదావరి**



అంబేద్కర్ ఆశయ సాధనకు మనమంతా పాటుపడాలని తూర్పుగోదావరి యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు పి జయకర్, ప్రధాన కార్యదర్శి ఏ షరీఫ్ పేర్కొన్నారు. తూర్పుగోదావరి ఐక్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాజమండ్రి గోకవరం బస్టాండ్ జంక్షన్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశంలో సమసమాజ స్థాపనకు అంబేద్కర్ చేసిన కృషి అజరామరమైనదని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళ అసోసియేట్ పి విజయ గౌరి, జిల్లా కార్యదర్శులు రమేష్ బాబు, ప్రకాష్ రావు రవిబాబు, దయానిది, ఇవి ఎస్ ఆర్ ప్రసాద్, అబ్బాయి రూపస్ తదితరులు పాల్గొన్నారు.



**కడియం**: సంక్షేమ, విజ్ఞాన, సమ సమాజం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన ఉద్యమకారుల కృషిని మనం స్ఫూర్తిగా తీసుకోవాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఏ షరీఫ్, కోశాధికారి ఇవిఎస్ఆర్ ప్రసాద్ పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరిలో ఏప్రిల్ 13న యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యమం కోసం కృషి చేసిన చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, ఏవీ సూర్యనారాయణ రాజు, భారతదేశంలో బడుగుల్లో విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన పూలే, తొలితరం ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే, రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మండల యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి అబ్బాయి, వేదుల శాస్త్రి మాట్లాడుతూ నాటితరం త్యాగాలు నేటి యువతకు తెలియజేయడానికి యుటిఎఫ్ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో సదస్సులు నిర్వహించి ఆనాటి ఉద్యమ ఫలాలను అందరికీ తెలియపరుస్తోందన్నారు. హక్కులు బాధ్యతలు యుటిఎఫ్ కి రెండు కళ్ళు అన్నారు. రాష్ట్ర యుటిఎఫ్ కౌన్సిలర్ ఎస్ అనిత, ఐక్య ఉపాధ్యాయ రాష్ట్ర పత్రిక సబ్ ఎడిటర్ చిలుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు నమోదుకి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ చైతన్యవంతానికి, సమ భావన కలిగించే ఆనాటి ఉద్యమకారులు చేసిన త్యాగాలను వివరించారు. అనంతరం ఉద్యమ గీతాలను ఆలపించారు.

**కోనసీమ**

సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఏప్రిల్ 18న అంబేద్కర్, జ్యోతిరావు పూలే స్మారక కార్యక్రమం జరిగింది. యుటిఎఫ్ కోనసీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యదర్శి అడబాల కాశీ విశ్వేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.



ఈ సందర్భంగా ఇద్దరి మహనీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల సఖినేటిపల్లి మండలంలో మరణించిన ఉపాధ్యాయిని గేదెల సునీత కుటుంబ సభ్యులకు యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి పథకం కింద 3 లక్షల రూపాయల చెక్కు అందించారు. యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బేతినిడి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు పెంకె వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంటివి సుబ్బారావు, నల్లి విశ్వనాధ్, ఎస్ జ్యోతిబసు, డి వి రాఘవులు, మండల యూటీఎఫ్ అధ్యక్షులు కడుగుల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి

ఏప్రిల్ 14న యూటీఎఫ్ ఆధ్వర్యం లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి ఎస్ విజయరామరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి గోపి మూర్తి పాల్గొన్నారు. ముందుగా యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి బి గోపిమూర్తి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సమావేశంలో బి గోపి మూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని ఆయన వ్రాసిన రాజ్యాంగం భారతదేశ దిశను మార్చిందని బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని అన్నారు. భారతదేశం లో లౌకిక వాదం మతసామరస్యం కాపాడబడటానికి రాజ్యాంగం కారణం అన్నారు. ఉచిత నిర్బంధ విద్యను అమలు చెయ్యాలని రాజ్యాంగంలో పేర్కొనడం వలన బలహీన వర్గాల వారికి కూడా ప్రభుత్వ విద్య అందిందన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడడం లో యూటీఎఫ్ ముందు ఉంటుందన్నారు.

సమావేశం అనంతరం యూటీఎఫ్ ఆఫీస్ నుండి గునిపూడి లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమం యూటీఎఫ్ జిల్లా కోశాధికారి సి హెచ్ పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు జి రామకృష్ణ రాజు సి హెచ్ కుమార బాబ్జీ ప్రసాద్. కె ఎస్ రామకృష్ణ ప్రసాద్. కె త్రిమూర్తులు, బి ఆర్ కే స్వామి, జి అబ్రహం, బి నాగబాబు, శంకర్, కట్టా మల్లేశ్వర రావు, శ్రీనివాస్, మల్లుల శ్రీనివాస్, కె అశోక్, సుధార్, అమీర్, సాషా, సురేష్, సత్యనారాయణ, సురేష్ వర్మ, మోహన్, సత్యనారాయణ రాజు, సూర్యకుమార్, నరసమయ్య, పి గోపాలరాజు, వీరబాబు, పిల్లి శ్రీనివాస్, ఏం శివరామరాజు, తిలక్, లోకేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## నెల్లూరు




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి కార్యక్రమం నెల్లూరు యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవ కోటేశ్వరరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.చలపతి శర్మ పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమానికి జిల్లా కోశాధికారి ఏ మురళీధర్ రావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అమలయ్యేటట్లు చేయాలని, సామాన్య పౌరునికి కూడా హక్కులు బాధ్యతలు అందచేయాలని, సంక్షేమ కార్యక్రమాలు, సమసమాజ స్థాపన ముఖ్య భూమికలుగా పని చేయాలని, ప్రజాస్వామ్య విలువలను లౌకిక విధానాన్ని కొనసాగించాలని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులుగా మన పైన ఉన్నదని తెలియజేశారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ మాట్లాడుతూ సమాజంలోని అసమాన తలను తొలగించుటకు అస్పృశ్యత నివారణకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆదర్శవంతమైన సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆ విధంగా పౌరులందరూ దేశ అభివృద్ధికి దోహదపడాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బి శ్రీదేవి, జిల్లా కార్యదర్శి ఎన్. మధుసూదన్ రావు, ఇ.బాల రాఘవయ్య, ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ ఇ.వి. నారాయణ, నెల్లూరు ప్రాంతీయ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వి. శ్రీనివాసులు, ఎస్.కె.రియాజ్ అహ్మద్, ఎస్.సుబ్రహ్మణ్యం అమర్నాథ్, శశి కుమార్, కల్చరల్ కమిటీ జిల్లా కన్వీనర్ బి.పార్వతీశం, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పల్నాడు



**పిడుగురాళ్ళ :** పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడకలు పిడుగురాళ్ళలో ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అంబేద్కర్‌కు పూలమాలవేసి నివాళు

లర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడంలో యుటియఫ్ ముందుంటుందని జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్ తెలియజేసారు.

జిల్లా ప్రధానకార్యదర్శి జి.విజయసారధి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు ప్రమాదంలో పడినాయని వాటిని కాపాడుకోవడం మన బాధ్యత అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సుందరయ్య, సీనియర్ కార్యకర్తలు చంద్రశేఖర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ జముల్ ప్రాంతీయ కేంద్రం బాధ్యులు ఎం.వి. సాంబశివరావు, డి.శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తిరుపతి

డా. బి.ఆర్.అంబేద్కర్ గారి జన్మదినం సందర్భంగా తిరుపతిలో అంబేద్కర్ గారి విగ్రహానికి యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించినారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడే విధంగా ప్రస్తుత ప్రభుత్వ విధానాలు లేవని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసమే చేసిన అంబేద్కర్ గారి పోరాటాలు ఫలితంగా దక్కిన ప్రయోజనాలన్నిటిని ప్రస్తుత ప్రభుత్వ పాలకులు కాలరాస్తున్నారని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా కార్యదర్శులు బండి మధు సూదన్ రెడ్డి, చీళ్ళ సురేష్, అవనిగడ్డ పద్మజ, తిరుపతి అర్బన్ అధ్యక్షులు హేమాద్రి బాబు, తిరుపతి అర్బన్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. బాషా, తిరుపతి రూరల్ ప్రధాన కార్యదర్శి బివి రమణ, రేణిగుంట ప్రధాన కార్యదర్శి మురళి, వడమాలపేట ప్రధాన కార్యదర్శి ఇంద్ర ప్రకాష్, నాయకులు జానకిరామన్, భాస్కర్, ఇతర యూటీఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జన్మదినోత్సవ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కె ఎస్ బి సూర్యప్రకాష్ జిల్లా సీనియర్ నాయకులు జి శ్రీనివాసులు.

ఈ సందర్భంగా జిల్లా సహాధ్యక్షులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం రాజ్యాంగ విలువలను అనుగుణంగా విద్యా హక్కు చట్టాన్ని కాలరాస్తూ ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని, ప్రభుత్వ విద్యారంగాన్ని ఎవరైతే అభివృద్ధి పరుస్తారో, బలోపేతం చేస్తారో వారికే మన మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఎప్పుడైతే రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా పాలనను కొనసాగిస్తారో అలాంటి సమయాల్లో ప్రతి పౌరుడు, ప్రతి ఉద్యోగి రాజ్యాంగం కల్పించిన పోరాటాల హక్కుతో ఉద్యమించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కె మోహన్ బాబు, ఒ.విజయకుమార్, కుటుంబ సంక్షేమ డైరెక్టర్లు ఏ హేమాంబరధర రావు, కె భక్తవత్సలం, పూర్వపు కౌన్సిలర్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం జయంతి, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి బి రవికుమార్, జి రమేష్ బి ఎన్ కండ్రిగ ప్రధాన కార్యదర్శి, బి సుధాకర్, శ్రీకాళహస్తి అర్బన్ అధ్యక్షులు, గుణశేఖర్ శ్రీకాళహస్తి రూరల్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ఎం.మణి, యుగంధర్, చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### కడప

రాజ్యాంగ పరిరక్షణకు లౌకిక, ప్రజాస్వామ్యవాదులు నడుం కట్టాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా పిలుపునిచ్చారు. డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని యుటి ఎఫ్ భవన్‌లో 'రాజ్యాంగ పరిరక్షణ-సామాజిక బాధ్యత'అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ నాయకత్వాన రచించబడ్డ భారత రాజ్యాంగం పెను ప్రమాదంలో పడిందన్నారు. రాజ్యాంగం చాటుతున్న లౌకిక తత్వం, సామాజిక న్యాయం, సమాఖ్య వ్యవస్థ, ఆర్థిక స్వావలంబనలను పాలకవర్గాలు నిర్వీర్యం చేయ చూస్తున్నాయన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కంకణబద్ధులు కావాలని, దేశ సమగ్రతకు సమసమాజ స్థాపనకు ఆర్థిక స్వావలంబన కోసం అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాతరాణి ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు పర్వీన్,ఏజాస్ అహ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్ రూతు ఆరోగ్య మేరీ, నాయకులు నాగరాజు, గోపీనాథ్, శివ శంకర్, శివ వరప్రసాద్, వెంకటరమణ, శివ శంకర్ రెడ్డి, బాబు, సుబ్బారెడ్డి, జి.వెంకట సుబ్బయ్య, వై.సురేష్ కుమార్, వెంకటరమణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు వెంకటేశ్వర్లు, శివరాం, సాహితీ స్రవంతి నాయకులు కుమారస్వామి, ప్రసాద్ పాల్గొన్నారు.

### నంద్యాల

**డోన్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, నిమ్నజాతి ప్రజల అభ్యున్నతికి నిరంతరము కృషి చేసిన మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శులు సుబ్బరాయుడు, నరసింహారెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్‌గారి 133వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డోన్ డివిజన్ ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనమైన నివాళులు అర్పించారు.

# స్పాట్ కేంద్రాల వద్ద యుటిఎఫ్ సేవలు



**తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి :** మార్చి 3న తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన శిబిరం లో యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఈ వి వి బి ఎన్ నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ మూల సూత్రాలుగా కలిగి పనిచేస్తున్న సంఘమని ,వేసవి సమయం లో మూల్యాంకన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల కు మజ్జిగ పంపిణీ చక్కని కార్యక్రమం అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.షరీఫ్ మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఉపా ధ్యాయులకు క్యాంప్ పూర్తయ్యే వరకూ ప్రాంతీయ మండలాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తా మన్నారు.

ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ లక్ష్మీకుమారి, యుటియఫ్ జిల్లా కోశాధికారి ఇవిఎస్ఎస్ఆర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శులు కె. రమేష్ బాబు, ఎం.శ్రీనివాస్, ప్రాంతీయ మండలాల అధ్యక్ష కార్యదర్శులు అబ్బాయి, శాస్త్రి, జై కృష్ణారెడ్డి, గోపి అప్పారావు, ఐ.విజయబాబు, 'ఎస్ తేజ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తిరుపతి జిల్లా :** ఏప్రిల్ 1వ తేది తిరుపతి - తిరుచానూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన పదవ తరగతి స్పాట్ కేంద్రంలో తిరుపతి జిల్లా యుటిఎఫ్ నాయకత్వం ప్రత్యేకమైన సేవలందించింది.

నాలుగు రోజులుగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఉపాధ్యాయుల స్పాట్ ఆర్డర్లకు సంబంధించి అవసరమైన సహాయం చేయడంతో పాటు మొదటి రోజు ఉదయం నుండి స్పాట్ కేంద్రానికి విచ్చేసిన ఉపాధ్యాయులకు తగిన సహకారం అందించడంలో, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో, అదే విధంగా దూర ప్రాంతాల నుండి వచ్చిన వారికి యూటీయఫ్ జిల్లా కార్యాలయంలో వసతి ఏర్పాట్లు చేయడంలో తిరుపతి జిల్లా యుటీయుఫ్ నాయుకత్వం క్రియాశీలకంగా వ్యవహరించడం జరిగింది.



సేవలందించిన వారిలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా సహాధ్యక్షులు కందల శ్రీదేవి, జిల్లా కార్యదర్శి చీళ్ల సురేష్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్మో హన్, సీనియర్ నాయకుడు దాసరి మునెయ్య, రేణిగుంట ప్రధాన కార్యదర్శి మురళి తో పాటు ఇతర నాయకులు ఉన్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం, అస్పృశ్యత రాజ్యమేలుతున్న కాలంలో అంబేద్కర్ గారు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.ఇంకా వారు మాట్లాడుతూ అంబేద్కర్ సాధారణ సామాజిక మరియు ఆర్థిక వివక్షకు గురయ్యారని, పాఠశాలలో కూడా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని తెలిపారు. బాబా సాహెబ్‌గా ప్రసిద్ధి చెందిన అంబేద్కర్ న్యాయ నిపుణుడు, రాజకీయ వేత్త,ఆర్థిక వేత్త అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు మాణిక్యం శెట్టి, కృష్ణా నాయక్, అబ్దుల్ లతీఫ్, ప్రసాద్, మధు, శంకరయ్య, సర్వజ్ఞ మూర్తి, అంజనప్ప, సంజీవ రాయుడు, జగన్నాథ రెడ్డి, రామకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ వార్తలు

# జిల్లాల ప్రాతినిధ్యాలు

## అల్లూరి సీతారామరాజు

అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలో యుటిఎఫ్ జిల్లా నాయకత్వం ఏప్రిల్ 22న పాడేరు ఐటీడీఏ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజ్ఞాపన పత్రం సమర్పించింది. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వర రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కన్నయ్య, జి.దుక్కు,జి.సుందర్లు తదితరులు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలు చర్చించారు.



ఉపాధ్యాయుల స్టడీలీవు మంజూరు చేయాలని, ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం, బయాలజీ, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ప్రమోషన్ కల్పించాలని కోరుతూ ప్రాతినిధ్యం చేశారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని కూడా కలిసి సమస్యల్ని వేధించారు. ఉపాధ్యాయుల స్టడీలీవు విషయంలో సానుకూలంగా స్పందిన వచ్చింది.

## తూర్పుగోదావరి



**రాజమండ్రి :** రాజమండ్రి విద్యాశాఖ అర్బన్ డిఐ కార్యాలయంలో ఆర్గనైజేషన్ ఐడి తూర్పు నదుయంలో తలెత్తిన సాంకేతిక నదుస్య చల్ల అర్బన్ పరిధిలో పనిచేసే 290 తుంది ఉపాధ్యాయులకు మూడు నెలలుగా జీతాల నదుస్య ఏర్పడింది. యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా, పట్టణ శాఖలు సంయుక్తంగా చేసిన అవిశ్రాంత కృషితో ఎట్టకేలకు నకుస్య పరిష్కారమైంది. మార్చి 29న దూర్చి నెల జీతాలు చేసుకునే వెసులుబాటు కలిగింది. వివరాల్లోకి వెళితే... అధికారులు రాజమండ్రి అర్బన్ పరిధిలో డి.ఐ. లాగిన్ ను ఎంఈఓ 1 లాగిన్‌గా మార్చారు.

ఈ నేపథ్యంలో పొజిషన్ ఐడీల నదుస్య తలెత్తి జనవరి, ఫిబ్రవరి, దూర్చి ఉపాధ్యాయుల జీతాలు నిలిచిపోయాయి. మున్సిపల్ కార్పొరేషన్, ఎయిడెడ్, గవర్నమెంట్ ఎయిడెడ్ మేనేజ్మెంట్లకు సంబంధించిన 290 మంది ఉపాధ్యాయుల జీతాలు రాక ఆర్థిక అబ్బందులకు గురి అయ్యాను అర్జున్ యుటిఎఫ్ నాయకత్వం ఎం నరేష్, ఎన్ రవి, ఎన్ తేజ విజయ్ నదున్యరు జిల్లా, రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి అధికారులకు ప్రాతినిధ్యం చేసారు.

రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ పలుమార్లు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ సురేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి వివరించారు. అలాగే సీఎం ఎఫ్ ఎస్ సీఈవో, డిటిఎలను కలిసి నదుస్య ఎక్కడుందో గుర్తింది, వాటిని వరిష్కరిం చే దిశగా దశలవారీగా చేసిన ప్రయత్నం ఫలించింది. నదుస్య పరిష్కారం అయింది. దూర్చి నెల జీతాలు చేసుకునే అవకాశం కలిగింది. జనవరి, ఫిబ్రవరి బిల్లులు కూడా ఎరియర్ రూపంలో చేసుకునేందుకు అధికారులు అవకాశం కల్పించారు. నెలల తరబడి కృషిచేసి తమ జీతాల నదునూరు వరిష్కరించిన యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయకర్, ఏ షరీఫ్, ఎమ్మెల్సీలు కే లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పశ్చిమగోదావరి

యుటిఎఫ్ డిమాండ్ ఏపీజేఎల్ఐ ప్రీమియములు చెల్లింపు, ఇతర విషయాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏప్రిల్ 20న ఏలూరు ఏపీ జిఎల్ఐ ఉపసంచాలకులును కలిసి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ట్రెజరర్ శ్రీ గోపి మూర్తి, గోదావరి జిల్లాల అధ్యక్షులు పి జయకర్, పి.ఎస్.విజయరామరాజు, పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకేవీ రామభద్రం కోరారు.

భీమా పథకంలో అదనపు బాండ్ కోసం ప్రీమియం చెల్లించిన వారికి కొత్త బాండ్ జనరేట్ చేసి ఇవ్వాలని, ఫైనల్ సెటిల్మెంట్ చెల్లించాలని, ఏపీ.జి.ఎల్.ఐ.లోన్స్ పెట్టుకున్న వారికి వెంటనే మంజూరు చేయాలని, లోన్స్ రికవరీ అయినా కూడా రికవరీ అవనట్లు చూపిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భీమా పథకంలో ఉన్న ఉపాధ్యాయుల భీమాపాలసీ పథకంలో ఆ మిస్సింగ్ క్రెడిట్స్ ను సరిచేయాలని, ఈ సమస్యలన్నీటిని పరిష్కరించాలని వారు కోరారు. జిల్లా నాయకులు కే.శ్రీదేవి, సి.హెచ్.పట్టాభిరామయ్య, పి.శివ ప్రసాద్, ఎస్.రత్నరాజు, కె.వి.సత్యనారాయణమూర్తి వినతిపత్రంతో ప్రాతినిధ్యం చేశారు.

**ఎన్.టి.ఆర్.**

ఎస్ ఎస్ సి.పరీక్షల మూల్యాంకనంలో ఎస్.ఎస్.సి. స్పాట్ డ్యూటీ లో దీర్ఘకాలిక వ్యాధులు, పసిపిల్లల తల్లులకు, దూర ప్రాంతాల వారికి, 58 సంవత్సరాలు నిండిన వారికి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ యన్.టి.ఆర్. జిల్లా డీఈఓకు యన్.టి.ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.సుందరయ్య, రాష్ట్ర కార్యదర్శి యస్ పి మనోహర్ కుమార్ లు వినతి పత్రం ఇచ్చారు.

సీనియర్ లకు వారి అనుభవము పరిగణనలో తీసుకొని విద్యా శాఖ లో వున్న సీనియారిటీ లిస్టు ప్రకారం మాత్రమే డ్యూటీలు కేటాయించాలని కోరారు.

**పల్నాడు**

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు, హృద్రోగులకు, గర్భిణులు, బాలింతలకు, ఉద్యోగ విరమణ వయస్సు దగ్గర్లో ఉన్న ఉపాధ్యాయులను 10 తరగతి మూల్యాంకన విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారధి మాట్లాడుతూ గతేడాది 10వ తరగతి మూల్యాంకన కేంద్రంలో మౌలిక వసతుల కల్పనలో లోపాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది ఆ లోటుపాట్లు లేకుండా చూడాలని కోరారు.

**ప్రకాశం**



దీర్ఘకాలిక వ్యాధులు, బాలింతలు, గర్భిణీ మహిళలు, పాలిచ్చే తల్లులు, ఆరు నెలలలో రిటైర్ కాబోయే ఉపాధ్యాయులు, వికలాంగ ఉపాధ్యాయులు... మొదలగు వారికి ఎలక్షన్ డ్యూటీ నుంచి మినహాయించాలని మార్కాపురం సబ్ కలెక్టర్‌కు మార్కాపురం డివిజన్ యుటిఎఫ్ బృందం మెమోరాండం ఇవ్వడం జరిగింది.

అలాగే పొదిలి పరిసర ప్రాంత ఉపాధ్యాయులకు, ట్రైనింగ్ సెంటర్ మార్కాపురం నందు పెట్టడం వలన ఇబ్బందిగా ఉందని పొదిలిలోనే ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

సబ్ కలెక్టర్ స్పందిస్తూ, రేపు జరగబోయే ఎలక్షన్ ట్రైనింగ్‌లో మినహాయింపుకోరే ఉపాధ్యాయులు తమకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను తగిన ఆధారాలతో సమర్పించినట్లయితే మినహాయింపునిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీరారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ బి శ్రీరాములు, సీనియర్ కార్యకర్త నాసరయ్యలు పాల్గొన్నారు.

**నెల్లూరు**

ఏ.పి.జి.ఎల్.ఐ. మిస్సింగ్ క్రెడిట్స్ కోసం ఉపాధ్యాయుడు అప్లై చేసుకోవటం సరికాదని, ఆన్లైన్ జీతంలో ఏపీజీఎల్ఐ డిడక్షన్ ఖచ్చితంగా చేసి ఉంటారని వాటి ఆధారంగా అప్ డేట్ చేయాలని యుటియఫ్ నెల్లూరు జిల్లా శాఖ ఏప్రిల్ 15న ఏ.పి.జి.ఎల్.ఐ. అసిస్టెంట్ డైరక్టర్ కు ప్రాతినిధ్యం చేసింది. మైనస్ బ్యాలెన్స్ లు సరి చేయమని, కొత్త బాండ్లకు అప్లై చేసుకొనుట గురించి, తీసుకున్న లోన్లు అప్డేట్ చేయమని, ఏ.పి.జి.ఎల్.ఐ. జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది.

కొత్త బాండ్లు మంజూరు చేయు అధికారం డి.డి.ఓలకు కేటాయించామని, పాలసీ నెంబర్లు సి.ఎఫ్.ఎం.ఎస్. ఐ డి నెంబర్ తోనే జనరేట్ అవుతాయని, ఏ.పి.జి.ఎల్.ఐ.లోన్లు కూడా డి.డి.ఓలకు శాంక్షన్ చేసే అధికారం ఇస్తారనీ, మిస్సింగ్ క్రెడిట్స్ అన్ని సరి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని, మాకు అందు బాటులో లేనటువంటివి డి.డి.ఓల దగ్గర నుండి తెప్పించుకొని చేస్తామని, 2023 ఆగస్టు వరకు పాలసీలు ఇష్యూ చేశామని, 2023 జూన్ నెల 27వ తారీకు వరకు వచ్చిన అన్ని లోన్లు, క్లోజర్స్ పూర్తి చేస్తామని అసిస్టెంట్ డైరక్టర్ తెలిపారు.



ఏప్రిల్ 15వ తేదీన నెల్లూరు జెడ్.పి. సి.ఇ.ఒ. గారిని కలిసి యుటియఫ్ నెల్లూరు జిల్లా శాఖ ఉపాధ్యాయుల పి.ఎఫ్. లోన్లు, క్లోజర్లు, త్వరగా మంజూరు చేయాలని, ఉపాధ్యాయుల ఖాతాలో ఉన్న మొత్తాన్ని తెలియజేయాలని, ఆన్లైన్ స్లిప్పులను పునరుద్ధరించాలని వారిని కోరడం జరిగింది.

ఈ సందర్భంగా జెడ్ పి సీ ఈ ఓ సమాధానమిస్తూ ... పీఎఫ్ ఖాతాలన్నింటినీ సి.ఎఫ్.ఎం.ఎస్. నెంబర్ తో లింక్ అప్ చేస్తూ ఆన్లైన్ ప్రక్రియ చేస్తున్నారని, భవిష్యత్తులో పిఎఫ్ లోన్లు, క్లోజర్లు మంజూరు చేయు అధికారం డి.డి.ఓలకు కేటాయించడం జరుగుతుందని, ఉపాధ్యాయుడి ఖాతాలో అమౌంటు తెలుసు కొనుటకు ఆన్లైన్ ప్రాసెస్ అప్డేట్ చేస్తున్నారని, ఈ ప్రక్రియ పైలెట్ ప్రాజెక్టు కింద మొదట నెల్లూరు జిల్లాలో మొదలుపెట్టి చేస్తున్నామని తెలియజేశారు. ఆన్లైన్ ప్రాసెస్ పూర్తయిన తర్వాత ఉపాధ్యాయుల ఉత్తర ప్రత్యుత్తరములన్నీ డిడిఓల ద్వారా జరుగుతాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వి.వి.శేషులు, సి.హెచ్.చలపతి శర్మ, కోట, వాకాడు ప్రాంత బాధ్యులు పాల్గొన్నారు.

**చిత్తూరు**

ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్య రుణాలు మంజూరు త్వరగా చేయాలని చిత్తూరు జిల్లా యుటియఫ్ నాయకత్వం జడ్పీ సీఈవో జడ్పీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ప్రతి నెలా

# యుటిఎఫ్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్‌కు నివాళి



ప్రకాశం జిల్లా : సమాజంలో అణగారిన వర్గాల విద్య, హక్కుల కోసం అలుపెరుగని కృషి సలిపిన యోధుడు బాబూ జగజ్జీవన్ రామ్ అని యుటిఎఫ్ పొదిలి మండల నాయకులు కొనియాడారు.

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి బాలవెంకటే శ్వర్లు అధ్యక్షత వహించిన సభలో జిల్లా సహాధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ గాంధీజీ, నెహ్రూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తో కలిసి పోరాడిన పోరాట యోధుడు జగజ్జీవన్ రామ్ అని అన్నారు. నేడు విద్యా వ్యవస్థలో ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ పెరిగిపోయి పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్య దక్కకుండా దూరమవుతుందని అన్నారు. ఆయన స్ఫూర్తితో పాత పెన్షన్ సాధన కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. నవ సమాజ నిర్మాణం కోసం మన అందరి మీద బాధ్యత ఉన్నదని గుర్తు చేసినారు.

యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎస్ సత్య నారాయణ రెడ్డి, తోట శ్రీనివాసులు, రెబ్బవరపు చంద్ర మౌళి, మాగతోటి నారాయణ, భూదాల దేవప్రసాద్, వేల్పు ఏడుకొండలు, ఎం నాగార్జునరావు, మోటా నాగేశ్వ రరావు, బాలకాశిరెడ్డి, గంట ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు.



ఉద్యోగి నుంచి వసూలు చేసే చందా మొత్తాన్ని ఆన్లైన్లో చూసుకునే సౌకర్యం కల్పించాల న్నారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి సత్వరమే తుది చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని సీఈవో హామీ ఇచ్చారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మణిగండన్, నాయకులు సుధాకరరెడ్డి, రెహానా బేగం, దీనావతి, ఎస్పీ బాషా, సురేష్, ఏకాంబరం, పార్థ సారథి, గణేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కడప



పదవ తరగతి మూల్యాంకన విధులలో పాల్గొనే ఉపాధ్యాయులకు సౌకర్యాలు కల్పించాలని యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు జిల్లా విద్యాశాఖాధికారితో మాట్లాడుతూ 2024 ఏప్రిల్ 1వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి మూల్యాంకన విధులు నిర్వహించు ఉపాధ్యాయులకు తగిన మినహాయింపులను, సౌకర్యాలను కల్పించుటకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి సానుకూలంగా స్పందిస్తూ మూల్యాంకన కేంద్రంలో తగు సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. గత రెమ్యునరేషన్ చెల్లింపుకు కూడా చర్యలు చేపడతా మన్నారు

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్ ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు జి.గోపీనాథ్, చింతకొమ్మదిన్నె మండలం ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్, జిల్లా సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్, వై.సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ ఉపాధ్యాయుల వేతనాల నుండి మినహాయింపు ద్వారా ఆంధ్రప్రదేశ్ జీవిత భీమా సంస్థకు జమ చేస్తున్న సొమ్ములకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కడప జిల్లా ప్రభుత్వ భీమా సహాయ సంచాలకులను కోరారు.

ఏప్రిల్ 19న ఏపీజిఎల్ఐ కార్యాలయంలో సూపరిండెంట్ ఇందిరా దేవిని కలిసి యుటిఎఫ్ కడప జిల్లా శాఖ పక్షాన జీవిత భీమాలోని సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహ్మద్ చెన్నూరు మండల అధ్యక్షులు నాగిరెడ్డి కమలాపురం మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గని నాయకులు మోహన్ ఎపిజిఎల్ఐ సిబ్బంది సుబ్రహ్మణ్యం రెడ్డి, జానకి, పార్థసారధి రెడ్డి, సుదీప్ కుమార్, మంజుల, అరుణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

## ఉపాధ్యాయుల డెప్యుటేషన్ ఉత్తర్వులు రద్దు

**PROCEEDINGS OF THE COMMISSIONER OF SCHOOL EDUCATION, ANDHRA PRADESH.**

**Present: S. SURESH KUMAR, IAS.**

**Procs.Rc.No.13027/95/2020-EST 3, Dt.09/04/2024**

**Sub: School Education - Est.III** – Cancellation of Deputation orders issued in respect of Headmasters and teachers for the academic year 2023-24 – Orders – Issued.

**Ref:** 1. This office Proc.Rc..o.ESE02-13027/95/2020-EST 3-CSE, Dated: 28/04/2023.

2. Govt.Memo..o. 2393486/Services-II/2024-1, Dated: 25.03.2024.

*****

**ORDER:-**

The attention of all the Regional Joint Director of School Education and all the District Educational Officers in the State are invited to the reference 2nd read above, wherein the Government have informed that the Model Code of Conduct has come in to force with efect from 16.03.2024. Keeping this spirit in mind, to maintain statusquo, it has been decided to extend the tenure of employees whose deputation is getting completed in between 16.03.2024 and 4th June 2024, up to 15th June, 2024 (Till the expiry of Model Code of Conduct).

Further, it is informed that the last working day for the Academic Year 2023-24 is 23-04-2024. Therefore, all the Regional Joint Director of School Education and all the District Educational Officers in the State are instructed to cancel all the deputation/ work adjustment orders issued in respect of teachers with directions to report to their original place of working i.e., place of drawing salaries by end of this academic year i.e., A. of 23.04.2023 Deputations for teachers except the teachers working under FST Conditions.

**S Suresh Kumar**
Commissioner of School Education

*****

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 హెడ్‌పై జీతాలు చెల్లింపు గురించి కమీషనర్ ఉత్తర్వులు

**PROCEEDINGS OF THE COMMISSIONER OF SCHOOL EDUCATION : Andhra Pradesh**

**Present : S.Suresh Kumar,I.A.S.,**

**Rc.No. ESE02-11021/129/2018-MODAL SCHOOL-CSE-Part(1), Dated: 16/03/2024**

**Sub:** School Education – APMS – Merging of regular teaching staf of Model Schools in Commissionerate of School Education and payment of salaries through "010-Salaries" Head of Account – Government Orders - Communicated – Reg.

**Ref:** G.O.Ms.No.23 SCHOOL EDUCATION (PROG.III) DEPARTMENT, Dated: 15.03.2024.

&&&

The immediate attention of all the Regional Joint Directors of School Education & District Educational Ofcers in the State are invited to the reference read above, wherein the Government has accorded permission to the Commissioner of School Education, AP for merging of regular teaching staf of Model Schools in Commissionerate of School Education and payment of salaries through "010-Salaries" Head of Account.

Further the Government has also requested the Commissioner of School Education, AP shall take further necessary action in this matter.

Therefore, all the Regional Joint Directors of School Education & District Educational Ofcers in the State are hereby instructed to take further necessary action in the matter.

Encl. As above

**S Suresh Kumar**
**Commissioner of School Education**

*****

## కలర్ ప్రింటింగ్‌తో రూపొందిన "ఐక్య ఉపాధ్యాయ" ఆవిష్కరణ

**ఎమ్మిగనూర్ :** "ఐక్యఉపాధ్యాయ" పత్రిక మార్చి 2024 నుండి పూర్తి కలర్ ప్రింటింగ్‌తో విడుదల అయిన సందర్భంగా యుటియఫ్ ఎమ్మిగనూరు ప్రాంతీయ కార్యాలయంలో పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. పత్రికలో విద్యారంగ, ఉపాధ్యాయ, సమకాలీన పరిస్థితులకు, సంబంధించిన వ్యాసాలు అధ్యయనం చేయడానికి, సామాజిక పరిస్థితులను అవగాహన చేసుకోవడానికి అవకాశం ఉంటుంది కనుక ప్రతి యుటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయుడు పత్రిక చందాదారులుగా చేరాలని ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.నాగమణి, ఎల్లప్ప, స్థానిక ప్రాంతీయ నాయకులు కోరారు.



UTF AP New DA Table @ 33.67% Difference DA @ 3.64% of AP Govt. Employees UTF

| Basic Pay | New DA @33.67% | Old DA @30.03% | Diff @3.64% | CPS @10% | CPS @90% | Basic Pay | New DA @33.67% | Old DA @30.03% | Diff @3.64% | CPS @10% | CPS @90% |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **20000** | 6734 | 6006 | 728 | 73 | 655 | **61960** | 20862 | 18607 | 2255 | 226 | 2030 |
| **20600** | 6936 | 6186 | 750 | 75 | 675 | **63660** | 21434 | 19117 | 2317 | 232 | 2085 |
| **21200** | 7138 | 6366 | 772 | 77 | 695 | **65360** | 22007 | 19628 | 2379 | 238 | 2141 |
| **21800** | 7340 | 6547 | 793 | 79 | 714 | **67190** | 22623 | 20177 | 2446 | 245 | 2201 |
| **22460** | 7562 | 6745 | 817 | 82 | 735 | **69020** | 23239 | 20727 | 2512 | 251 | 2261 |
| **23120** | 7785 | 6943 | 842 | 84 | 758 | **70850** | 23855 | 21276 | 2579 | 258 | 2321 |
| **23780** | 8007 | 7141 | 866 | 87 | 779 | **72810** | 24515 | 21865 | 2650 | 265 | 2385 |
| **24500** | 8249 | 7357 | 892 | 89 | 803 | **74770** | 25175 | 22453 | 2722 | 272 | 2450 |
| **25220** | 8492 | 7574 | 918 | 92 | 826 | **76730** | 25835 | 23042 | 2793 | 279 | 2514 |
| **25940** | 8734 | 7790 | 944 | 94 | 850 | **78820** | 26539 | 23670 | 2869 | 287 | 2582 |
| **26720** | 8997 | 8024 | 973 | 97 | 876 | **80910** | 27242 | 24297 | 2945 | 295 | 2651 |
| **27500** | 9259 | 8258 | 1001 | 100 | 901 | **83000** | 27946 | 24925 | 3021 | 302 | 2719 |
| **28280** | 9522 | 8492 | 1030 | 103 | 927 | **85240** | 28700 | 25598 | 3102 | 310 | 2792 |
| **29130** | 9808 | 8748 | 1060 | 106 | 954 | **87480** | 29455 | 26270 | 3185 | 319 | 2867 |
| **29980** | 10094 | 9003 | 1091 | 109 | 982 | **89720** | 30209 | 26943 | 3266 | 327 | 2939 |
| **30830** | 10380 | 9258 | 1122 | 112 | 1010 | **92110** | 31013 | 27661 | 3352 | 335 | 3017 |
| **31750** | 10690 | 9535 | 1155 | 116 | 1040 | **94500** | 31818 | 28378 | 3440 | 344 | 3096 |
| **32670** | 11000 | 9811 | 1189 | 119 | 1070 | **96890** | 32623 | 29096 | 3527 | 353 | 3174 |
| **33590** | 11310 | 10087 | 1223 | 122 | 1101 | **99430** | 33478 | 29859 | 3619 | 362 | 3257 |
| **34580** | 11643 | 10384 | 1259 | 126 | 1133 | **101970** | 34333 | 30622 | 3711 | 371 | 3340 |
| **35570** | 11976 | 10682 | 1294 | 129 | 1165 | **104510** | 35189 | 31384 | 3805 | 381 | 3425 |
| **36560** | 12310 | 10979 | 1331 | 133 | 1198 | **107210** | 36098 | 32195 | 3903 | 390 | 3513 |
| **37640** | 12673 | 11303 | 1370 | 137 | 1233 | **109910** | 37007 | 33006 | 4001 | 400 | 3601 |
| **38720** | 13037 | 11628 | 1409 | 141 | 1268 | **112610** | 37916 | 33817 | 4099 | 410 | 3689 |
| **39800** | 13401 | 11952 | 1449 | 145 | 1304 | **115500** | 38889 | 34685 | 4204 | 420 | 3784 |
| **40970** | 13795 | 12303 | 1492 | 149 | 1343 | **118390** | 39862 | 35553 | 4309 | 431 | 3878 |
| **42140** | 14189 | 12655 | 1534 | 153 | 1381 | **121280** | 40835 | 36420 | 4415 | 442 | 3974 |
| **43310** | 14582 | 13006 | 1576 | 158 | 1418 | **124380** | 41879 | 37351 | 4528 | 453 | 4075 |
| **44570** | 15007 | 13384 | 1623 | 162 | 1461 | **127480** | 42923 | 38282 | 4641 | 464 | 4177 |
| **45830** | 15431 | 13763 | 1668 | 167 | 1501 | **130580** | 43966 | 39213 | 4753 | 475 | 4278 |
| **47090** | 15855 | 14141 | 1714 | 171 | 1543 | **133900** | 45084 | 40210 | 4874 | 487 | 4387 |
| **48440** | 16310 | 14547 | 1763 | 176 | 1587 | **137220** | 46202 | 41207 | 4995 | 500 | 4496 |
| **49790** | 16764 | 14952 | 1812 | 181 | 1631 | **140540** | 47320 | 42204 | 5116 | 512 | 4604 |
| **51140** | 17219 | 15357 | 1862 | 186 | 1676 | **144150** | 48535 | 43288 | 5247 | 525 | 4722 |
| **52600** | 17710 | 15796 | 1914 | 191 | 1723 | **147760** | 49751 | 44372 | 5379 | 538 | 4841 |
| **54060** | 18202 | 16234 | 1968 | 197 | 1771 | **151370** | 50966 | 45456 | 5510 | 551 | 4959 |
| **55520** | 18694 | 16673 | 2021 | 202 | 1819 | **154980** | 52182 | 46540 | 5642 | 564 | 5078 |
| **57100** | 19226 | 17147 | 2079 | 208 | 1871 | **158880** | 53495 | 47712 | 5783 | 578 | 5205 |
| **58680** | 19758 | 17622 | 2136 | 214 | 1922 | **162780** | 54808 | 48883 | 5925 | 593 | 5333 |
| **60260** | 20290 | 18096 | 2194 | 219 | 1975 | **166680** | 56121 | 50054 | 6067 | 607 | 5460 |



అనకాపల్లి




అల్లూరి సీతారామరాజు



కాకినాడ



తూర్పుగోదావరి



పశ్చిమగోదావరి



ఏలూరు



నెల్లూరు



కడప



కర్నూలు



అనంతపురం




కోనసీమ



నెల్లూరు



తిరుపతి



పశ్చిమగోదావరి



ఏలూరు

RNI : APMUL/2019/80460 VOL - 5 ISSUE - 05 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 26/04/2024 Date of Posting : 1,2 /05/2024 Lic.No.D/VJ/159/2024-26



# రాష్ట్ర విద్యా సదస్సు - గుంటూరు











చిత్తూరు



రంపచోడవరం



చింతూరు



తిరుపతి



శ్రీసత్యసాయి



శ్రీమతి బుల్లిమాంబ గారు సిహెచ్‌విఆర్ ఎలిమెంటరీ స్కూల్ బి.ఆర్.నగర్, చుట్టుగుంట, విజయవాడ వారు యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయానికి రూ. 18000లు ఐక్యఉపాధ్యాయకు రూ.2000లు విరాళం అందించారు

TO

________________________________________

________________________________________

________________________________________